Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 232 విశాఖపట్నం, 29 జూన్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

### అంతర్జాతీయ స్థాయిలో
## హిందీ భాషకు గుర్తింపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాషకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నామని విశ్వ హిందీ పరిషత్ చైర్మన్ పద్మ విభూషణ్ అచార్య యార్లగ డ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు అయన శుక్రవారం ఏయు హిందీ విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు ప్రధాని మోడీ హిందీ అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందేలా కృషి చేస్తున్నా రని కొనియాడారు దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులు హిందీ నేర్చు కోవాలి చట్టాలన్ని భవిషత్ లో హిందీలో వస్తాయని వెల్లడించారు కాబట్టి విద్యార్థులంతా ఇప్పటి నుంచే హిందీ నేర్చుకోవాలని కోరారు.

వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యా లయానికి ఎన్ టీ ఆర్ హెల్త్ యూనివర్సిటీ గా పునరుద్ధ రించినందుకు సీఎం చంద్రబాబు వైద్య మంత్రి సత్యకుమార్ కు ధన్యవాదాలు ఎన్ టీ ఆర్ కు భారతరత్న సాధిస్తామని సీబీఎన్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా హిందీ భాషను ఐక్యరాజ్య సమితి కూడా అధికార భాషగా గుర్తించాలి రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలే, వైఎస్ఆర్సీపీ కి జరిగింది కూడా ఇదే యార్లగడ్డ గతంలో ఎన్ టీ అర్ వైద్య విశ్వ విద్యాలయ పేరు మార్చిన సందర్భంలో హిందీ భాషా చైర్మన్ పదవి తో పాటు పలు నామినేటెడ్ పదవు లకు రాజీనామా చేసిన యార్లగడ్డ.

## పోలవరాన్ని చూస్తే నా కళ్ల వెంట నీళ్లొచ్చాయి : సీఎం

**అమరావతి:** పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. విభజన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే ఎక్కువన్నారు. పోలవరం ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు శుక్రవారం శ్వేతపత్రం విడుదల చేశారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజల ముందుంచిన అయన.. పోలవరాన్ని చూస్తే తన కళ్లవెంట నీళ్లొచ్చాయన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'' రాష్ట్రాభివృద్ధికి పోలవరమే జీవనాడి. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలిపేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం. మేధావులు, నిపుణులు సహా అందరి సలహాలూ తీసుకుంటాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి. అందుకే, ఏడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం. కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలి. 25 రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. వెబ్‌సైట్ల



ద్వారా పత్రాలన్నీ అందుబాటులో ఉంచుతాం.

**పోలవరానికి జగన్ ఓ శాపం..**

పోలవరంపై మొదటి శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేతపత్రం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి జీవనాడి పోలవరం. నదుల అనుసంధానానికి గుండెలాంటిది. ఇలాంటి పోలవరానికి జగన్ ఒక శాపంలా మారారు. ఈ ప్రాజెక్టు విషయంలో క్షమించరాని నేరం చేశారు. రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండూ ప్రధాన ప్రాజెక్టులు. ఈ రెండూ రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. ఈ రెండూ పూర్తి చేసుకుంటే విభజనలో జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని పూడ్చుకొనే అవకాశం ఉంటుంది. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహం. రాష్ట్ర అభివృద్ధికి జలవిద్యుత్ కీలకం. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయ రంగానికి ఊతం వస్తుంది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే అధికం. 2014-19 మధ్య పోలవరానికి రూ.11,762 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ మూర్ఖత్వం వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేశారు.

(మిగతా 2లో)

## ఈ ఏడాది పూర్తి బడ్జెట్ ఫిబ్రవరిలో కాకుండా జూలైలో ఎందుకు సమర్పిస్తున్నారు?



జూలై మూడో వారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది పూర్తి బడ్జెట్. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి సీతారామన్. 7 బడ్జెట్‌లు సమర్పించిన రికార్డును ఆమె సొంతం చేసుకున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1, 2024న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను జూలైలో ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు జూలై నెలనే ఎందుకు ఎంచుకున్నారో తెలుసుకుందాం.

**యూనియన్ బడ్జెట్ అంటే ఏమిటి?**

లోక్‌సభ ఎన్నికలు లేని సంవత్సరంలో సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అంటే, కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తారు. ఎన్నికలు జరిగిన

(మిగతా 2లో)

## జూన్ 30న ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్..



అమరావతి, జూన్ 28: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ మరో రెండు రోజుల్లో వెలువడనుంది. డీఎస్సీతో పాటు మరోమారు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారితోపాటు ఈ ఏడాది కొత్తగా బీఈడీ, డీఈడీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు కూడా డీఎస్సీ రాసేందుకు అర్హత కల్పించాలనే ఉద్దేశ్యంతో మళ్లీ టెట్ నిర్వహించేందుకు సర్కార్ నిర్ణయించింది. అయితే టెట్ కమ్ డీఎస్సీ నిర్వహిస్తుందా.. లేదంటే టెట్, మెగా డీఎస్సీ వేర్వేరుగా నిర్వహిస్తుందా అనే దానిపై ఇప్పటివరకూ క్లారిటీ

(మిగతా 2లో)

## ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ రాజీనామా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్‌సన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్‌గా ప్రొ. కిశోర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. గత ఐదేళ్లలో ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి యూనివర్సిటీని భ్రష్టు పట్టించారంటూ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, వీసీ ఛాంబర్‌ను, వర్సిటీని వైకాపా కార్యాలయంగా మార్చేశారని, వైకాపా పెద్దల కనుసన్నల్లోనే పనిచేశారనే అభియోగాలు ఉన్నాయి. వైకాపా గెలుపు కోసం పరిశోధకులను ఉపయోగించుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం రావడంతో వీసీ తన పదవికి రాజీనామా చేశారు.

## 'ఏ అంశపై అయినా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధం'

నీట్ పేపర్ లీకేజీపై శుక్రవారం పార్లమెంట్‌లో దుమారం చెలరేగింది. సభా కార్యక్రమాలు ముందుకు సాగలేదు. రూల్ 267 కింద చర్చకు ప్రతిపక్షం పట్టుబడింది. ఆ తర్వాత ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను నిల దీసింది. విపక్షాలు సభా సాంప్రదాయ లను గౌరవిస్తూ వ్యవహరిస్తే ఏ అంశపైన అయినా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఉభయ సభలు ప్రతిపక్షాల మాటలతో వాడివేడిగా జరిగాయి. ఒక సమయం లో సభ పూర్తిగా స్తంభించింది. సభ ప్రారంభమైన వెంటనే నీట్ పేపర్ లీక్‌పై విపక్షాల ఎంపీలు రచ్చ చేయ డం ప్రారంభించారు. ఈ సమయంలో, లోక్‌సభ, రాజ్యసభ సభ రెండింటినీ పదేపదే వాయిదా వేయవలసి వచ్చింది.

అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ..



ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే ఈ చర్చ సభా సాంప్రదాయలకు అనుగుణంగా జరగాలని అన్నారు. ఎలాంటి సబ్జెక్ట్ అయినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. దేశం పట్ల, యువత పట్ల ఇలాంటి అంశాలపై చర్చించడం తమ బాధ్యత అని గుర్తు చేశారు. మొదటి నుంచి ఇదే అంశాన్ని చెబుతున్నామని తెలిపారు. ఇప్పటికే నీట్ పరీక్షకు సంబంధించిన లీకేజీలపై చర్యలు ప్రారంభమయ్యాయని, సీబీఐ దీనిపై దర్యాప్తు చేపట్టిందన్నారు. ఇందులో ఎంతటి వారున్నప్పటికీ ఎవ్వరినీ విడిచి పెట్టబోమని విద్యార్థులకు భరోసా ఇస్తున్నానని ఆయన హామీ ఇచ్చారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

**ఈ అంశాన్ని రాజకీయాలకు దూరంగా..**

దీంతో పాటు సభలో శాంతిభద్రతలు కాపాడాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని చెప్పారు. దీనిపై విచారణ సాగుతోందని.. దీంతో పాటు ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు దూరం గా ఈ అంశంపై చర్చించాలని ప్రతిపక్ష నేతను కూడా కోరుతున్నానన్నారు. అయితే సభలో పెద్ద ఎత్తున గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ కార్యకలాపాలను రోజంతా వాయిదా వేయాల్సి వచ్చిందని తెలిపారు.

**ఆ రూల్ ప్రకారం చర్చ జరగాలని ప్రతిపక్షాల పట్టు..**

ఇదిలా ఉంటే అంతకుముందు లోక్ సభలో ప్రభుత్వ నిబంధన 267 ప్రకారం పేపర్

(మిగతా 2లో)

## ఆంధ్రాయూనివర్శిటీ ప్రతిష్టను దిగజార్చిన జగన్ :గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) ప్రతిష్ఠను జగన్ దిగ జార్చారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శిం చారు. వీసీగా కరుడుకట్టిన వైకాపా వాదిని నియమిం చారని ఆరోపించారు. ఈ మేరకు గంటా శ్రీనివాస



రావు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గాంధీ విగ్రహం పక్కనే వైఎస్ విగ్రహం పెట్టించారని.. యూనివర్సిటీని జగన్ పార్టీ కార్యాలయంగా వీసీ మార్చేశారన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో వర్సిటీకి పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు.

"ఏయూ అంటే ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉండేది. విద్యా ప్రమాణాల పరంగా ఎక్కడికి వెళ్లినా ఏయూ పట్టా అంటే చాలా విలువ ఇచ్చేవాళ్లు. వైకాపా అధికారం లోకి వచ్చాక విద్యా ప్రమాణాలు పడిపోయి.. ఎన్నడూ లేనంతగా నాణ్యత దిగజారిపోయేలా చేశారు. పవిత్రమైన విద్యా సంస్థను ఫక్తు రాజకీయ కేంద్రంగా మార్చేశారు. రూ.కోట్ల నిధులను స్వాహా చేశారు. దేవాలయం లాంటి యూనివర్సిటీని భ్రష్టు పట్టించిన ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదు" అని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తా: పల్లా

టీడీపీ అంటే బీసీలు... బీసీలు అంటే టీడీపీ అని మరోసారి సీఎం చంద్రబాబు రుజువు చేశారు. టీడీపీకి వెన్నెముకగా ఉండే బీసీలకు పెద్ద పీట వేస్తూ... టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నేత గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు అప్పగించడంపై బీసీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు టీడీపీ రాష్ట్ర అధ్యక్షపదవిని కార్యకర్తల సమక్షంలో గౌరవప్రదంగా స్వీకరించారు. నేతలు, నాయ కులు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు.

పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తనను నియమించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబుకు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఎంతో గురుతర బాధ్యతను అప్పగించారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పదవీ బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. పవిత్రమైన సంకల్పంతో నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీకి తనను రాష్ట్ర అధ్యక్షు లుగా నియమించడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అధినేత తనకు



దిశానిర్దేశం చేసిన విషయాలను తూచ తప్పకుండా కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించేలా.. నామినేటెడ్ పదవులతో ప్రభుత్వంతో భాగ స్వామ్యం చేసి ముందు తీసుకెళ్లడమే తన ప్రధాన మైన బాధ్యతగా తెలిపారు.

పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా... వైసీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా వాటిని ఓర్చుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అధినాయకుడి ఆదేశాలను ముందుకు తీసుకెళ్తూ కృషి చేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత పాలనవ్యవస్థలో నిమగ్నమై నాయకులు కార్యకర్తలను పట్టించుకోవడంలేదన్న ఆలోచన వారిలో ఉంది. అటువంటి విమర్శకు తావు లేకుండా పార్టీని నాయకులును ప్రభుత్వాన్ని సమ న్వయం చేసుకుంటూ.. 2029 కి ఇదే మెజార్టీతో గెలిచేలా కృషి చేస్తానన్నారు.

రాష్ట్రంలో ఉన్న ప్రతి టీడీపీ కార్యకర్తకు తెలియజేసేది ఒక్కటే.. మేము అనుక్షణం మీతోనే ఉంటాం. మీ బాధ్యత మాది అని పల్లా అన్నారు. నేడు ఎంతో మంది కార్యకర్తలు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఏమి ఆశించకుండా పార్టీ కోసం వారి సమయాన్ని చంద్రబాబు సిద్ధాంతాలను ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేశారు. నేను మీకోసమే ఈ పదవిని తీసుకున్న.. కార్యకర్తలకు న్యాయం చేయకుంటే నేను నా పాత్ర సక్రమంగా చేయనట్లు భావిస్తా... ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా... ఏ పని ఉన్నా పార్టీ కార్యాలయానికి వస్తే ఖచ్చితంగా మీ సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తా. ప్రతి నాయకుడు కూడా ఆలోచించాలి. అధికారం ఉందని ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా

(మిగతా 2లో)

## వాహనదారులకు శుభవార్త
### పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించిన మోడీ ప్రభుత్వం

పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా ఉండటంతో వాహనదారులకు భారంగానే ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తూ నిర్ణయం తీసుకోగా, ఇప్పుడు ఎన్నికల పూర్తియిపోయి మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. పెట్రోల్,డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చేం దుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు కానుకగా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించింది. ముంబై ప్రాంతంలో డీజిల్‌పై పన్నును 24 శాతం నుంచి 21 శాతానికి తగ్గిస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గనుంది. పెట్రోల్‌పై పన్ను 26 శాతం నుండి 25 శాతానికి తగ్గుతుంది. దీని వల్ల ముంబై, నవీ ముంబై, థానే సహా ముంబై ప్రాంతంలో పెట్రోల్



ధరలు 65 పైసలు తగ్గుతాయి.

**డీజిల్ ధర రూ.2 తగ్గనుంది**

మహారాష్ట్రలో బడ్జెట్‌ను సమర్పిస్తూ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మాట్లాడుతూ ముంబై ప్రాంతంలో డీజిల్‌పై పన్నును 24% నుంచి 21%కి తగ్గిస్తున్నామని, దీనివల్ల డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గుతుందని చెప్పారు. ముంబై ప్రాంతంలో పెట్రోల్‌పై పన్ను 26% నుండి 25%కి తగ్గించబడు తోందని, దీని వలన పెట్రోల్ ధరలు లీటరు కు 65 పైసలు తగ్గుతాయని తెలిపారు.

**జూన్ 28న పెట్రోలు ధర**

జూన్ 28న ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.104.21 వద్ద ఉండగా, డీజిల్ ధర రూ.92.15గా ఉంది. బడ్జెట్‌లో పెవాస్ పోర్ట్‌ఫోలియోను కలిగి

(మిగతా 2లో)

## 117 జి ఓ ను రద్దు చేయాలి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ విద్యా వ్యవస్థ కు గొడ్డలి పెట్టు వంటిది అయిన 117 జీఓ ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య( ఏపిటిఎఫ్) కోరింది. స్థానిక సమాఖ్య కార్యాలయం లో శుక్రవారంసంఘము మండల శాఖ అధ్యక్షులు కె సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశం లో ముఖ్య అతిధిగా హాజరైనా సంఘము జిల్లా అధ్యక్షులు సిహెచ్ కరుణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు మాతృ భాషకు, మాతృ మూర్తి కి వందనం చేయాలని, మాతృ భాషకు ప్రాధాన్యత ను ఇస్తూ గౌరవించడం తో పాటు ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లం మధ్యమాలను సమాంతరం నిర్వహించాలని ఆయన అన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పై సమావేశం చర్చించింది. సమావేశం లో సంఘము జిల్లా ప్రధాన టి రామకృష్ణారావు,భీమిలి మండల శాఖ ప్రధాన కార్యదర్శిఈ మహలక్ష్మి నాయుడు, జిల్లా కార్యదర్శి పి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి దాలయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇల్లు పేరుతో జగనన్న దోపిడీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల పేరుతో జగనన్న ఎంతో దోచుకున్నారని ఎన్డీఏ ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆరోపించారు అడ్డాపు శిల లోని టిడ్కో గృహాల సముదాయ ఎన్డీఏ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సందర్శించారు. రాష్ట్రంలో లేఔట్లు పేరుతో జగన్మోహన్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు అప్పనంగా స్థలాలు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014లో టిడ్కో గృహాల మంజూరు జరిగిందని జగన్మోహన్ రెడ్డి పాలలో చేసింది ఏమీ లేకపోయినా అప్పటికే రంగులు వేసి హంగామా చేశారని ఎమ్మెల్యే విమర్శించారు ప్రతి పేదవానికి సొంత ఇంటి కల ఉంటుందని అన్నారు తెలుగుదేశం పార్టీ ఆ బాధ్యతను తీసుకొని ప్రతి పేదవాని సొంతింటి కల సహకారం అయ్యేలా ముందుకు వెళ్తామన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో టిడ్కో గృహాల మంజూరు చేసిన లబ్ధిదారులు ఎవరు ప్రస్తుతం ఇక్కడ లేరని తెదేపా ప్రభుత్వం మంజూరు చేసిన వారిని తప్పించివైకాపా నాయకులు ఇష్టారాజ్యంగా కొంతమందికి మంజూరుచేసి అసలైన పేదలకు అన్యాయం చేశారన్నారు. టిడిపి ఇల్లు మంజూరు చేసినప్పుడు తమ సొంతింటి కల నెరవేరుతుందని చాలామంది తాళిబొట్టులు తాకట్టు పెట్టి, మరి కొంతమంది అప్పులు చేసి 50 వేలు, 25 వేలు చొప్పున పురపాలక శాఖ కి జమ చేశారన్నారు ఆ కట్టిన డబ్బులు నేటికి ఇవ్వలేదని అలాగని ఇల్లు కూడా మంజూరు చేయలేదని పేదలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి అసలైన పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, బార్నాల సీతారాం, కోరాడ నారాయణ రావు, గుండ్రెడ్డి రవికుమార్,కోలా మధు, మరియు టిడిపి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాంగం

శనివారం 29-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి ప. 03.35 |
| నక్షత్రం | : ఉత్తరాభాద్ర ఉ. 10.56 |
| వర్జ్యం | : రా. 10.06 ల 11.35 |

## ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లు: ప్రతి ప్రత్యేక ప్రేమకథకు ఖచ్చితమైన సరిజోడి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి ప్రేమకథ ప్రత్యేకమైనది, తనదైన స్వంత భావోద్వేగాలు మరియు జ్ఞాపకాల కథను అల్లుకుని అది ఉంటుంది. మీ ప్రేమ ప్రామాణికతతో పాతుకుపోయినా, తిరుగులేని మద్దతుతో నిర్వచించబడినా, అసంపూర్ణతతో వేడుక జరుపుకున్నా, లేదా సాహసంతో వృద్ధి చెందినా, మీ బంధాన్ని ప్రతిబింబించేలా మరియు దానిని వేడుక జరుపుకునేలా రూపొందించబడిన ప్రత్యేక ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ఉన్నాయి.

ప్రేమ కు ప్రతిరూపంగా నిలిచే మెటల్‌తో కాకుండా ప్రత్యేకమైన ప్రేమ కథను జరుపుకోవడానికి మంచి మార్గం ఏముంటుంది ? 95% స్వచ్ఛమైన మరియు అరుదైన ప్లాటినం, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు అత్యుత్తమమైన చిహ్నంగా నిలుస్తాయి. వ్యక్తిత్వాన్ని గౌరవించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం, సాంప్రదాయ పాత్రలను అధిగమించడం వంటి ఆధునిక విలువలను కలిగి ఉంటుంది. 'మెటల్ ఆఫ్ లవ్' అని పిలవబడే ప్లాటినం, ప్రేమ మరియు ఐక్యత కు సంబంధించి యువ తరం యొక్క వివరణను నిర్వచించే కొత్త-యుగం విలువలతో ప్రతిధ్వనిస్తుంది.

ఈ సీజన్‌లో, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు హృదయాలను ఆకర్షిస్తాయి మరియు ట్రెండ్‌లను సెట్ చేస్తున్నాయి. శాశ్వతమైన అందం , సాటిలేని మన్నికకు ప్రసిద్ధి చెందిన ప్లాటినం కలకాలం చక్కదనం మరియు సమకాలీన శైలిని కోరుకునే జంటల అవసరాలను తీరుస్తుంది . ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లను ఎంచుకోవడం అంటే సంప్రదాయం, ఆధునికత యొక్క సమ్మేళనాన్ని స్వీకరించడం, మీ ప్రేమ చిహ్నాన్ని జీవితాంతం రమణీయంగా ఉండేలా చూసుకోవడం.

ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌ల విషయానికి వస్తే, తాజా ధోరణులను గురించి ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్- ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ, "గ్లోబల్ ట్రెండ్‌ల ప్రభావంతో, ఎంగేజ్‌మెంట్ రింగ్‌లలో ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రాచుర్యం పొందాయి.

# సమస్యలు పరిష్కారానికి నాణ్యమైన పరిష్కారం చూపండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ లో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, డి.ఆర్.ఓబి. పద్మావతితో కలిసి 122 వినతులును స్వీకరించారు.

**ఫిర్యాదులు కొన్ని**

హుకుంపేట మండలం బాకూరుకు చెందిన కొర్లాబు వేణు ప్రశాంత్ తనకు ఆంధ్రా యూనివర్సిటీలో సి. ఎస్. ఇ. సీటు వచ్చిందన రూ.2 లక్షలు చెల్లించాలని చదువుకు ఆర్థిక సహాయం అందించాలని వినతిపత్రం సమర్పించారు.

పాడేరు మండలం తుంపాడ గ్రామానికి చెందిన కూడ శివ కేశవ, హుకుంపేట మండలం మర్రిపుట్టు గ్రామానికి చెందిన ముంచు రాజబాబు జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి తాగునీటి సదుపాయాలు కల్పించాలని దరఖాస్తులను అందజేసారు.

పెదబయలు మండలం గిన్నెల కోట ఎంపిటిసి గడుతూరు నిర్మల గిన్నెల కోట పంచాయతీలోని తమలం, కొర్జంగి, కంచురాయి గ్రామాలకు బిటి రోడ్లు నిర్మించాలని కోరారు.

పాడేరు మండలం కుజ్జలి గ్రామ సర్పంచ్ కుజ్జలి గ్రామంలో ఉన్న ఎయిడెడ్ పాఠశాల మూత పడిందని గ్రామంలో ఉన్న విద్యార్థులు రాములుపుట్టు, గెడ్డం పుట్టు గ్రామా లకు వెళ్లి చదువుకుంటున్నారని కుజ్జలి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మీకోసం పోర్టల్ నిర్వహణపై అధికారులకు శిక్షణ అందిస్తామన్నారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదులకు కచ్చితమైన ఎండార్సుమెంటు వేయాలని సూచించారు. వాటిని ఉందన్నారు.

**అధికారులు అప్రమత్తం**

వరదలకు వంతెనలు, కల్వర్టులు దెబ్బతినకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వాగులు గెడ్డలు దాటకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. గెడ్డలు, రహదారులు నిర్వహణ పనులకు అవసరమైన మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనులు జరిగినా కలెక్టరేటు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

**ఐటిడి ఏ కార్యాలయం సందర్శన**

జిల్లా కలెక్టర్ ముందుగా ఐటిడి ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఐటిడిఏ పి.ఓ. వి. అభిషేక్ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు కలెక్టర్కు పుష్పగుచ్చాలు అందిజేసి స్వాగతం పలికారు. ఐటిడి ఏ లో సాధారణ పరిపాలనా విభాగం, సహాయ ప్రాజెక్టు అధికారుల చాంబర్లు, ప్రాజెక్టు అధికారి చాంబర్ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి.వి. ఆర్. ఎం. రాజు, కె. వేణుగోపాల్, ఎస్ డిసి వి. వి. ఎస్ .శర్మ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్ .నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా కృష్ణ, డి. ఆర్. డి. ఏ. పి.డి. మురళి పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేడుకగా సుబ్రహ్మణ్యస్వామి ఆలయ వార్షికోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి పెద్ద బజారు వద్దగల షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం భక్తుల సమక్షం లో శుక్రవారం వేడుకగా జరిగింది శ్రీ సీతా రామ లక్ష్మణ సహిత దాసాంజనేయ స్వామి ఆలయం కు అనుబంధం గా ఉన్న షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం లో ఆలయ అనూచన అర్చకులు వంశీ మోహన చెన్న కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకములు నిర్వహించబడ్డాయి. అలాగే నాగ దోషాలు, కాల దోషాలు ఇతర దోషాల నివారణకు సర్పాకృతిలో గల సుబ్రహ్మణ్యంకు భక్తులు పలు, ఫలరసాలు, జలాలతో అభిషేకములు చేసారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### పోలవరాన్ని చూస్తే నా కళ్ల వెంట నీళ్లొచ్చాయి : సీఎం

వైఎస్ చేసిన తప్పే జగన్ చేశాడు..

ప్రత్యామ్నాయం లేకుండా కాంట్రాక్టర్లను తొలగించారు. సమర్థులైన అధికారులను బదిలీ చేశారు. డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పింది. ఆ విషయం జగన్‌కు రెండేళ్ల తర్వాత తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని పీపీఏ హెచ్చరించింది. 2009లోనూ వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చారు. వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచిపోయాయి. ఆయన చేసిన తప్పే జగన్ కూడా చేశారు. పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు. 2019 ఆగస్టు 16న సీఎస్‌కు పీపీఏ లేఖ రాసింది. ఏజెన్సీలను మార్చొద్దని స్పష్టంగా చెప్పింది. నీతిఆయోగ్ బృందం నాటి సర్కారు తప్పిదాలను ఎత్తి చూపింది.

కాఫర్ డ్యామ్ గ్యాప్‌లు పూర్తి చేసేటప్పుడు ఏజెన్సీని మార్చారు. 2018లో డయాఫ్రమ్‌వాల్‌ను రూ.436 కోట్లతో మేం పూర్తి చేస్తే.. దాని మరమ్మతులకే రూ.447 కోట్లు ఖర్చయింది. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుంది. దీని నిర్మాణానికి కనీసం రెండు సీజన్లు అవసరం. కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులూ చేసే పరిస్థితి లేదు.

### ఈ ఏడాది పూర్తి బడ్జెట్ ఫిబ్రవరిలో కాకుండా జూలైలో ఎందుకు సమర్పిస్తున్నారు?

ఏడాదిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అందులో పరిపాలనా, ఆర్థిక వ్యయాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుంది. ఇది పరిపాలనా ఖర్చులు, ఉద్యోగుల జీతం, ఇతర ఖర్చులను అందిస్తుంది. ఎన్నికల ఫలితాల తర్వాత సాధారణ బడ్జెట్‌లో అనేక కొత్త పథకాలు, పాత పథకాలు, రాయితీలు, పన్నుల నిర్మాణాలు చేపట్టారు. ఈ ఏడాదిలో ఎన్నికలు జరిగాయి కాబట్టి ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి పూర్తి స్థాయి బడ్జెట్ జూలై నెలలో ప్రవేశపెట్టనున్నారు.

### జూన్ 30న ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్..

రాలేదు. నోటిఫికేషన్లు మాత్రం ఒకటేసారి వెలువరించి.. కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు. తాజా సమాచారం ప్రకారం.. మొదట టెట్ నిర్వహించి, ఆ తర్వాత డీఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తుంది.

ఈ క్రమంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నోటిఫికేషన్ జూన్ 30 లేదా జులై 1న వెలువడే ఛాన్స్ ఉంది. జగన్ సర్కార్ ఎన్నికల ముందు జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను రద్దు చేసిన ఎన్‌డీఏ కూటమి సర్కార్.. కొత్తగా 16,347 పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు ఇప్పుడు కొత్తగా వెలువడనున్న డీఎస్సీకి ప్రత్యేకంగా రుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కానీ, కొత్తగా మరోమారు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగే ఐదేళ్లపాటు ప్రతి ఏడాదీ డీఎస్సీ నిర్వహించే అంశంపై కూడా ప్రభుత్వం సమీక్షలు చేస్తోంది. ఎప్పటి ఖాళీలు అప్పుడే భర్తీ చేసేందుకు డీఎస్సీ నిర్వహిస్తే బాగుంటుందని ప్రభుత్వం యోచిస్తోంది. ఇలా చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్యావేత్తలు సైతం సూచిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై వేచిచూడాల్సిందే.

**ఏపీ మెగా డీఎస్సీ 2024కి భర్తీ చేయనున్న పోస్టుల జిల్లాల వారీగా ఖాళీల వివరాలు ఇలా..**

శ్రీకాకుళం జిల్లాలో పోస్టుల సంఖ్య: 543, విజయనగరం జిల్లాలో పోస్టుల సంఖ్య: 583, విశాఖపట్నం జిల్లాలో పోస్టుల సంఖ్య: 1134, తూర్పు గోదావరి జిల్లాలో పోస్టుల సంఖ్య: 1346, పశ్చిమ గోదావరి జిల్లాలో పోస్టుల సంఖ్య: 1067, కృష్ణా జిల్లాలో పోస్టుల సంఖ్య: 1213, గుంటూరు జిల్లాలో పోస్టుల సంఖ్య: 1159, ప్రకాశం జిల్లాలో పోస్టుల సంఖ్య: 672, నెల్లూరు జిల్లాలో పోస్టుల సంఖ్య: 673, చిత్తూరు జిల్లాలో పోస్టుల సంఖ్య: 1478, కడప జిల్లాలో పోస్టుల సంఖ్య: 709, అనంతపురం జిల్లాలో పోస్టుల సంఖ్య: 811, కర్నూలు జిల్లాలో పోస్టుల సంఖ్య: 2678.

### 'ఏ అంశపై అయినా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధం'

లీక్‌పై సభలో చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. పేపర్ లీకేజీపై ప్రభుత్వంతో చర్చించాలని కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్ వాదీ పార్టీకి చెందిన ఎంపీలు డిమాండ్ చేశారు. లోక్‌సభ, రాజ్యసభ రెండు సభల్లో ఇదే అంశంపై రోజంతా రగడ నెలకొంది.

### వాహనదారులకు శుభవార్త

ఉన్న పవార్, 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో 21 నుండి 60 సంవత్సరాల వయస్సు గల అర్హులైన మహిళలకు నెలవారీ రూ. 1,500 భత్యం ఇచ్చే ఆర్థిక సహాయ పథకాన్ని కూడా ప్రకటించారు.

అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగంలో పవార్ మాట్లాడుతూ అక్టోబర్‌లో రాష్ట్ర ఎన్నికలకు నాలుగు నెలల ముందు, జూలై నుండి 'ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్ యోజన' పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ పథకానికి వార్షిక బడ్జెట్‌లో రూ.46,000 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మరో సంక్షేమ పథకాన్ని ప్రకటించిన ఆర్థిక మంత్రి, 'ముఖ్యమంత్రి అన్నపూర్ణ యోజన' కింద అర్హులైన కుటుంబాలకు ప్రతి సంవత్సరం మూడు ఉచిత ఎల్‌పిజి సిలిండర్లు లభిస్తాయని చెప్పారు.

### కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తా: తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా

వ్యవహరించకూడదు. మనమందరం ప్రజాస్వామ్య వాదులం. మన మూలాలు ప్రజాస్వామ్యం.

గత ప్రభుత్వం అధికారాన్ని అపహాస్యం చేస్తూ... ప్రతిపక్ష నేతలపై కేసులు పెడుతూ.. కేవలం ప్రతిపక్ష నేతలను అనగతొక్కడానికే అధికారాన్ని వినియోగించారు. అందుకే వైసీపీకి బుద్ధి చెప్పి ప్రజలు ఇంటికి పంపించారు. ఇవి దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రయోజనాలకోసం పనిచేయాలి. రాజకీయ ప్రేరేపిత కేసులను మూడు నెలల్లో తీయించేలా కృషి చేస్తాం. ఎఫ్ఐఆర్ అయ్యి కోర్టులో ఉన్న రాజకీయ ప్రేరేపిత కేసులను సంత్సరంలో తొలగించేలా కృషి చేస్తాం. ప్రతి నాయకుడు కూడా ఏ నాయకుడు మీద కేసులు ఉన్నాయో పార్టీ దృష్టికి తీసుకు రావాలి.

మనం వారి లెక్క తేల్చాల్సిన అవసరం ఉంది. చట్టాలకు అనుగుణంగా అధికారం దుర్వినియోగం చేసిన వారికి బుద్ధి చెబుతాం. నేడు ప్రజలు చంద్రబాబు నాయుడు యొక్క కష్టాన్ని చూసి యువనాయకుడు లోకేష్ యొక్క యవగళాన్ని చూసి కూటిమిలోని నాయకులు సహాయ సహకారాలు చూసి అధికారం ఇచ్చారు. మనం ఈ ఐదు సంవత్సరాలు అన్ని వర్గాలకు న్యాయం చేసేలా కృషి చేయాలి. ముఖ్యంగా బలహీన వర్గాలను, వెనకబడిన వర్గాలను, అనగారిన వర్గాలను సమసమాజం వైపు నడిపించాల్సిన అవసరం ఉంది. వారికి రాజకీయ ప్రాధాన్యతను కల్పించాల్సిన అవసరం ఉంది. సామాజిక సమతుల్యతను చూసుకుని ముందుకు వెళ్దాం.

పార్టీ బలోపేతానికి యువనాయకత్వాన్ని ఆహ్వానించాలి. యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలి. మన మనుగడ ఉండాలంటే యువత మనతో అడుగులు వేయాలి. యువతను ఆకర్షించాలి. లోకేష్ బాబు ఆలోచనలను గౌరవించాలి. సీనియర్ నేతలకు సముచిత స్థానం కల్పిస్తూనే యువతను ప్రోత్సహించాలి. యువనాయకత్వం చట్ట సభల గురించి తెలుసుకోవాలి. చట్టసభల్లో చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. నాయకుడు సమాజ గమనాన్ని గుర్తించాలి. దాన్ని గమనాన్ని సరైన మార్గంలో పెట్టాలి. అన్న ఎన్టీఆర్ టీడీపీ పార్టీ పెట్టాకే బడుగు బలహీన వార్గాలకు రాజకీయ ప్రాధాన్యత దక్కింది. సమసమాజ స్థాపన జరిగింది. ఉద్యోగ అవకాశాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, మానవ వనరుల అభివృద్ధి, భవిష్యత్ తరాల బాగుకోసం పరితపించే చంద్రబాబు ఆశయాలకనుంగా పనిచేయాలి. ఇంట్లో కూర్చుంటే సరిపోదు నాయకత్వం రావాలంటే అనుక్షణం ప్రజల్లో ఉండాలని సుమారు 3 వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకున్న టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ నుండి యువత నాయకత్వ విలువలను నేర్చుకోవాలి. అప్పుడే ప్రజల ఆశీర్వాదం దొరుకుతుంది. గత దుర్మార్గపు పాలనలో రాష్ట్రం చిన్నాభిన్నమైంది. ఈరాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మాణం చేసుకోవాలి. పోలవరంతోపాటు, అమరావతి, ఆర్థిక రాజధానిగా విశాఖ, రాయలసీమలను అభివృద్ధి చేసుకోవాలి. అధినాయకత్వంతో మమేకమై రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి.

## జులై 2న కాశీ విశ్వేశ్వర ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం టి నగరపాలెం పంచాయితీ గొల్లల పాలెం లో గల శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ను జులై 2 న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో కమిటీ ప్రతినిధులు పేర్కొంటూ జులై 2( మంగళవారం)ఆలయ అర్చకులు వై కార్తీక శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో గల స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకములు నిర్వహించనున్నామని, అనంతరం ఉదయం 9- 40 నిమిషాలకు పార్వతీపరమేశ్వరుల కల్యాణమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం లో అన్న సమారాదన, సాయంత్రం గ్రామం లో కోలాటాలు, భాజ భజంత్రీలు నడుమ పార్వతీపరమేశ్వరులను పల్లకీ లో ఊరేగింపు కార్యక్రమం ను అత్యంత వైభవం గా నిర్వహించనున్నామని, కావున పరిసర గ్రామాల ప్రజలు ఉత్సవం లో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకొని తరించాలని కమిటీ ప్రతినిధులు ఆ ప్రకటన లో కోరారు.

విశాఖ సమాచారమ్

శనివారం 29-06-2024

# ఆత్మ నిర్భర్ భారత్..

నెస్లే ఇండియా మంచిది. ఎందుకంటే, దాని వోనర్ ఎవరో మనకు తెలీదు.

ప్రాక్టర్ & గ్యాంబుల్ మంచిది. ఎందుకంటే, దాని వోనరు మనకు తెలీదు

కోక కోలా, పెప్సీ మంచివి. ఎందుకంటే, వాటి వోనర్లూ మనకు తెలీదు.

వోడ ఫోన్ మంచిది. ఎందుకంటే దాని సేటు కూడా మనకు తెలీదు.

వివో, శామ్‌సంగ్, నోకియా, ఒప్పో, అన్నీ మంచివే. ఎందుకంటే వాటి వోనర్లు ఎవరూ మనకు తెలీదు.

హిందూస్తాన్ యూనిలీవర్,కోల్గేట్ అన్ని మంచివే. ఎందుకంటే వాటి ఓనర్ ఎవరో మనకు తెలియదు.

అన్నీ ఫారిన్ కంపెనీలు. మల్టీ నేషనల్స్ బాబూ!

- ముఖేష్ అంబానీ... దొంగ!
- గౌతమ్ అదానీ... దొంగ!
- టాటా... దొంగ!
- మహీంద్ర... దొంగ!
- రామ్‌దేవ్ బాబా... పెద్ద దొంగ!
- కొత్త పార్లమెంటు కాంట్రాక్ట్ టాటా కు ఎందుకు ఇచ్చారు?
- సోలార్ కాంట్రాక్టులు అయితే గియితే చైనా కి దక్కాలి గానీ, అదానీకి ఎలా ఇస్తారు??

వీళ్లంతా మనాళ్లు. మనాళ్లను గొప్ప వాళ్లు అంటారేంటి? ఒప్పుకోము.

మన వాళ్లు అంతా దొంగలే!!

ఎలాగో మేనేజ్ చేసి కాంట్రాక్టులు కొట్టేస్తున్నారు.

ఏమైనా అర్థం అవుతోందా?

ఇదొక మానసిక పరిస్థితి. అంత త్వరగా అర్థం కాదు. యేళ్ల తరబడి మన బుర్రల్లోకి ఇంజెక్ట్ చేయ బడిన బానిస మనస్తత్వం.

అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం.

మన బుర్రల్లోంచి "ఆత్మ గౌరవం" అనే మాట ని తీసెయ్యడానికి లెఫ్ట్ లిబరల్స్ పడ్డ కష్టాలు మామూలు వా!

"అసలు కరోనా అంటే ఏమనుకున్నారు? మన దగ్గర లక్షల మంది చావాల్సిందే.."

"అబ్బే, మన దగ్గర పీపీయీ కిట్లు తయారు కావండీ..."

"ఎన్ 95 మాస్కులంటే యేమనుకున్నారు అసలు! అవన్నీ చైనా లోనో అమెరికా లోనో తయారవ్వాలి"

"అబ్బే, మన వాళ్ల ప్రాడక్ట్ క్వాలిటీ ఉండవండీ.."

"సీరం ఇన్స్టిట్యూట్ కి బిల్ గేట్స్ 300 మిలియన్ డాలర్లు ఇచ్చాడంట.

సీరం ఇన్స్టిట్యూట్ వోనర్ మోడీ దోస్తు. ఆ(.. ఇప్పుడు అర్థం అయ్యింది. మోడీ మొన్న అందుకే వెళ్లి ఉంటాడు పుణె కి"

ఇలాంటి బానిస మనస్తత్వాన్ని పెంచి పోషించే వ్యవస్థను అర్థం చేసుకోవాలి.

అందుకే మన ఊహల్లోకి కూడా రాదు...

- అదార్ పూనావాలా కరోనా కి వ్యాక్సిన్ తయారు చెయ్య గలడని
- మహీంద్రా వెంటిలేటర్లు తయారు చెయ్య గలడని..
- టాటా ట్రక్కులే కాదు - ట్యాంకులూ, ఏరో ప్లేన్ లూ తయారు చేయ గలడని
- అంబానీ 5జీ లాంచ్ చేయ గలడని
- ఎల్ & టీ సబ్ మెరైన్ లు తయారు చేయ గలదని
- మన హెలి కాప్టర్లు, ఏరో ప్లేన్ లు మనమే తయారు చేసుకో గలం అని..
- మన ట్యాంకులు, మన రాడార్లు, తుపాకులు, బులెట్ ప్రూఫ్ జాకెట్లు, అన్నీ మనమే తయారు చేసుకో గలం అని..

భారత్ ఇకపై నిస్సహాయ దేశం కాదు.

ఇది కొత్త భారతం.

ఇది సమస్యలను పోస్ట్ పోన్ చెయ్యదు.

ధైర్యం గా ఎదుర్కుంటుంది.

విపత్తులను కూడా అవకాశాలుగా మార్చుకుంటుంది.

ఇది ఆత్మ గౌరవ భారత్.

ఇది ఆత్మ నిర్భర భారత్.

(సెల్ఫ్ రెలయంట్)

విశ్లేషణలు చేసే వారు చేస్తూనే ఉంటారు..

డప్పులు కొట్టే వారు కొడుతూనే ఉంటారు..

అజాదీ నినాదాలు ఇచ్చే వారు ఇస్తూనే ఉంటారు..

తుక్డే తుక్డే గ్యాంగ్ ధ్వంస రచనలు చేస్తూనే ఉంటుంది..

కానీ ఈ కొత్త భారత్ ఆగదు!

తన జైత్రయాత్ర ఆపదు!!

# మందలించాడనే కోపంతో ప్రియురాలి తండ్రిని చంపేశాడు




**కృష్ణలంక:** తన కుమార్తెతో ప్రేమ వ్యవహారం వద్దని మందలించిన వ్యక్తిపై కక్ష పెంచుకున్నాడో యువకుడు. పథకం ప్రకారం అతడిని కడతేర్చాడు. ఈ ఘటన విజయవాడలోని కృష్ణలంక పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బృందావన్ కాలనీలోని సింధూభవన్ వీధిలో కంకిపాటి శ్రీరామ్‌ప్రసాద్ (56) వంశీ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. వీరు విధ్యాధరపురం చెరువు సెంటర్‌లో నివాసముంటున్నారు. పెద్దకుమార్తె దర్శిని (22) విజయవాడలోని శ్రీపొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతోంది. తన స్నేహితురాలు హరిత ద్వారా ఆమెకు గడ్డం శివమణికంఠతో నాలుగేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. వివాహం చేసుకుందామని ఇద్దరూ నిర్ణయానికి వచ్చారు. ఇదే విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపారు. వేర్వేరు కులాలు కావడంతో వారు అంగీకరించలేదు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీరామ్‌ప్రసాద్ కొందరు వ్యక్తులతో కలిసి శివమణికంఠను మందలించాడు. ప్రేమ వ్యవహారానికి దూరంగా ఉండాలని యువకుడి తల్లి కూడా అతడిని వారించింది. దీంతో కోపోద్రిక్తుడైన శివమణికంఠ.. దుకాణం మూసివేసి ఇంటికి వెళ్తున్న శ్రీరామ్‌ప్రసాద్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. కిందపడిన ఆయనపై పలుమార్లు కత్తితో పొడిచాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీరామ్‌ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కృష్ణలంక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేశారు.

# ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ అంబేద్కర్

**విజయనగరం:** స్థానికంగా ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శుక్రవారం తనిఖీ చేశారు. సిసి కెమేరాలు, గొడౌన్లకు వేసిన తాళాలు, సీళ్లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

**వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలి**

ఈవిఎం గోదాములకు ఇరువైపులా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ అంబేద్కర్ ఆదేశించారు. ఇరువైపులా చెరువుల్లా మారిన పల్లపు ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. ఆ నీరు బయటకు పోయే మార్గాలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాలను మట్టితో కప్పివేయాలని, నీరు పోవడానికి పైప్‌లైన్లు వేయాలని, లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. దీనిపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.



ఈ పర్యటనలో డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, ఇరిగేషన్ ఇఇ ఎం.సీతారామనాయుడు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్, తాశిల్దార్ రామరాజు, డిప్యుటీ తాశిల్దార్ మూర్తి, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రాల రామారావు, రేగాన శ్రీనివాసరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# కనక మహాలక్ష్మీ అమ్మవారికి క్షీరాభిషేకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం శ్రీ అమ్మవారికి నిర్వహించ బడు క్షీరాభిషేకం సేవలో బాగంగా ఈ రోజు ఉ.. 8.00 లకు నిర్వహించుట జరిగినది ఈ సేవలో14 ఉభయదాతలు పాల్గొన్నారు ఈ ప్రత్యేక పూజ ప్రతీ శుక్రవారం నిర్వహించబడును పూజ రుసుము రూ. 500/-లు చెల్లించిన యెడల ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును.

ప్రత్యేక పూజలను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, మరియు అన్నదానం విరాళములు కొరకు , అకౌంట్ నెం.060810011050085, ఐఎఫ్ఎస్‌సి కోడ్ UBIN 0806081లో చెల్లించవచ్చును. మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును. లేదా aptemples.ap.gov.in వెబ్ సైట్ నందు బుక్ చేసుకొనగలరు.

కార్యక్రమములలో ఆలయ కార్య నిర్వ హణాధికారి శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సహాయ కార్య నిర్వ హణాధికారి శ్రీ వి. రాంబాబు మరియు భక్తులు పాల్గొనుట జరిగినది.

# సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలను జయప్రదం చేయండి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. గత పదేళ్లుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పార్లమెంటులో తమకున్న మంద బలంతో ఇష్టానుసారం చలరేగి పోయింది. ప్రజ్యాస్వామ్యానికి పాతరేస్తూ పాలన సాగించింది. ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తూ కన్ను మిన్ను కానకుండా వ్యవహరించింది. ఈ సారి తమకే 370 సీట్లు, తమ కూటమికి 400 పైగా సీట్లు అంటూ మేకపోతు గాంభీర్య ప్రదర్శన చేసింది. రాజ్యాంగాన్ని మార్చేస్తాం, రిజర్వేషన్లను రద్దు చేయడం తమ భవిషత్తు కర్తవ్యం అంటూ బీజేపీ నేతలు బాహాటంగానే ప్రకటనలు చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీకి పూర్తి మెజారిటీ లభిస్తే ఏకంగా రాజ్యాంగానికే ఎసరు పెట్టేస్తుందని పసిగట్టిన విజ్ఞత కలిగిన ఓటరు బీజేపీకి కళ్లెం వేశారు. ఆ పార్టీని సొంతంగా పాలన చేయలేని స్థితిలోకి నెట్టేసి మిత్ర పక్షాల పైనే ఆధార పడేలా గొప్ప గుణపాఠం చెప్పారు. అంతా నేనే, ఇకపై భారత దేశానికి తానే దైవమనే రీతిలో అహంకారం తలకు ఎక్కించుకున్న మోదీని నేల చూపులు చూసేలా తీర్పునిచ్చారు. గతంలో బీజేపీ గెలిచిన 303 సీట్ల నుంచి 63 సీట్లను లాగేసి ఇకనైనా బుద్ధి తెచ్చుకొని సంకీర్ణ ప్రభుత్వ పాలన చేయమని ఆదేశించారు.

రాముడిని అడ్డం పెట్టుకొని మతతత్వ రాజకీయాలకు పాల్పడిన ఆ పార్టీని అయోధ్య రామాలయం కొలువై ఉన్న చోట ఓడించి లౌకికవాదం భారతీయుల ఆత్మ అని నిరూపించారు. మోదీ ఇష్టానుసారం వ్యవహరిస్తే నిలువరించడానికి బలమైన ప్రతిపక్షం ఉండేలా తీర్పు నిచ్చారు. వెరసి ఈ ఎన్నికల్లో మోదీ గెలిచి ఓడిపోయారు. ప్రతిపక్షం ఓడి పోయినా గెలిచింది.

ఇక రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల జనంలో అంచలంచెలుగా గూడుకట్టుకున్న వ్యతిరేకత ఓట్ల రూపంలో వ్యక్తం అయింది. తెలిసి తెలిసి చేసిన అనేక స్వయంకృత అపరాధాలే ఆయన్ను కోలుకోలేని దెబ్బ కొట్టాయి. ప్రజల ఆకాంక్షలు ఎలా ఉన్నాయనేది గమనించకుండా ప్రజలంతా తన కోరికలకు అనుగుణంగా మెలగాలి అనే తరహాలో జగన్ సాగించిన పాలన పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు విసుగు చెందారు.

కూల్చడమే మొదటి పనిగా పాలన ప్రారంభించిన జగన్ అభివృద్ధి జాడ కనిపించకుండానే ఐదేళ్లు పాలించారు. రాష్ట్రానికి లభిస్తున్న అదాయానికి అదనంగా పది లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చి అందులో సంక్షేమం అంటూ పదో వంతు పంపిణీ చేయడం ద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలనుకున్న వైసీపీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఓటరు తీర్పు నిచ్చారు. పాలకుడికి అహంకారం ఆభరణం కాకూడదనే గుణపాఠం చెప్పి కనీసం ప్రతి పక్ష హోదా కూడా ఇవ్వలేదు.

రాష్ట్ర విభజన నాటినుండి ఆంధ్రప్రదేశ్ అనేక సమస్యలతో సతమతమవుతున్నది. ములిగే నక్క పై తాటికాయ పడ్డ చందాన గడిచిన ఐదు సంవత్సరాలు రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కు వెళ్ళింది. విభజన నాటి చట్టంలోని ఏ ఒక్క అంశము పూర్తి కాలేదు. జగన్ అహంభావ, అనాలోచిత నిర్ణయం కారణంగా రాజధాని ఏదో అర్థం కాని అయోమయం ఏర్పడింది.

ఎన్నికలు ముగిశాయి. పాలకులు మారారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం అనేది తాజా ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు సారాంశం. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పు దేశ రాజకీయాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. ఏపీ పాలకుల మద్దతు లేకుండా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మనుగడ సాధించ లేని స్థితి నెలకొంది. ఇది రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన గొప్ప అవకాశమే. ఈ మంచి అవకాశాన్ని ఏపీలో కొత్తగా కొలువైన చంద్రబాబు ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. గత పదేళ్లుగా ఏపీకి జరిగిన అన్ని అన్యాయాలను సరిదిద్దాలి. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అన్న కేంద్ర ప్రభుత్వం చేత ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష ముగిసిన అధ్యాయం కాదని గుర్తించేలా చేయించే అవకాశం కూడా ఉన్నది. విభజన చట్టంలోని అన్ని హామీలను పరిపూర్తి చేయించడం ద్వారా ప్రజలు ఇచ్చిన తీర్పు వెనుక ఉన్న ఆశలని, ఆకాంక్షలను నెరవేర్చాలి.

ఇందుకోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బాధ్యతా యుతంగా కొత్త ప్రభుత్వానికి సహకారం ఇస్తుంది. రాష్ట్ర ప్రగతి కోసం సిపిఐ చేపట్టబోయే భవిష్యత్ కార్యక్రమ నిర్ణయాల కోసం జులై 1,2,3 తేదీల్లో విశాఖ నగరంలో రాష్ట్ర సమితి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలు జయప్రదం అయ్యేలా మీ వంతు సహాయ సహకారాలను అందించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఏపీ ఎడ్‌సెట్‌లో కాశిన వీర సాయి చంద్రిక ప్రథమ ర్యాంకు



**పాయకరావుపేట:** ఏపీ ఎడ్‌సెట్‌లో భౌతికశాస్త్రంలో పేటకు చెందిన కాశిన వీర సాయి చంద్రిక ప్రథమ ర్యాంకు సాధించింది. ఈమె ఇటీవలే ఐఐటీ మద్రాస్‌లో ఎమ్మెస్సీ పూర్తి చేసింది. తాజాగా ప్రకటించిన ఎడ్‌సెట్ ఫలితాల్లో 100 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. చంద్రిక తండ్రి వీర వెంకట సత్యనారాయణ ఉపాధ్యాయుడిగా నక్కపల్లి మండలంలోని డొంకాడలో పని చేస్తున్నారు. తల్లి పద్మావతి గృహిణి. ఉపాధ్యాయురాలు కావాలన్నదే తన కోరికని చంద్రిక తెలిపింది.

# 3న డివిజనల్ స్థాయి డాక్ అదాలత్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం డివిజన్లోని 11వ డివిజనల్ స్థాయి డాక్ అదాలత్ కార్యక్రమాన్ని జూలై 3వ తేదీ మధ్యాహ్నం 03:00 గం.లకు నిర్వహించనున్నట్లు తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ గజేంద్ర కుమార్ మీనా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం డివిజన్ సమీపంలోని ఏవిఎన్ కాలేజ్ డౌన్ రోడ్డులో గల వెలంపేట వద్ద నున్న తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయం ఆవరణలో డాక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో పోస్టల్ సేవలకు సంబంధించిన నిర్దిష్ట వ్యక్తిగత, ప్రజా ఫిర్యాదులను అదాలత్ ద్వారా స్వీకరించనున్నట్లు చెప్పారు. విశాఖపట్నం పోస్టల్ డివిజన్కు సంబంధించిన తపాలా సేవలకు సంబంధించిన ఫిర్యాదులు/అభ్యంతరాలను కవరులో పెట్టి 11వ డివిజనల్ లెవల్ డాక్ అదాలత్ అని రాస్తూ గజేంద్ర కుమార్ మీనా, తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్, విశాఖపట్నం డివిజన్, విశాఖపట్నం - 530 001 చిరునామాకు జూలై 2వ తేదీలోగా పోస్టు ద్వారా లేదా స్వయంగా అందజేయవచ్చని సూచించారు.

## ప్రపంచంలో తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహానేత పీ.వీ : దాడి సత్యనారాయణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం దివంగత నేత మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా విశాఖలోని సర్క్యూట్ హౌస్ దగ్గరి పీ.వీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ డా.దాడి సత్యనారాయణ. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రానికి మరియు తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహోన్నతమైన వ్యక్తి పీ.వీ నరసింహారావు అని, అలాంటి వ్యక్తి మన దేశ ప్రధానిగా పనిచేయటం, ప్రపంచ స్థాయిలో ఖ్యాతిని అర్జించటం మనందరికీ గర్వకారణం అన్నారు. పీ.వీ ప్రధానిగా ఉన్న రోజుల్లో ఆర్థికవేత్త అయినటువంటి మన్మోహన్ సింగ్ గారిని దేశ ఆర్థికమంత్రిగా నియమించుకుని తద్వారా ఆయన చేసినటువంటి ఆర్థిక సంస్కరణలు మన భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కీలక పాత్ర పోషించిన పీ.వీ గారికి మన దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. పీ.వీ గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అలాగే ఆయన్ కలలు కన్నట్టుగా ఆంధ్ర రాష్ట్రం మరియు భారత దేశం సస్య శ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతీ తెలుగు వాడు గుర్తుంచుకోవలసిన వ్యక్తులు ఇద్దరు ఉన్నారని, వారిలో మొదటి వ్యక్తి పీ.వీ అయితే రెండవ వ్యక్తి దివంగత నేత నందమూరి తారక రామారావు గారని, అలాంటి మహానేతకు నివాళులు అర్పించడం మన అదృష్టం అని దాడి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకా.శ్రీనివాసు గారు, దాడి. లక్ష్మణ్ కుమార్ మరియు అధిక సంఖ్యలో పీ.వీ గారి అభిమానులు పాల్గొన్నారు.

# ఈ ఆహార పదార్థాలు తింటే అస్సలు మతిమరుపు రాదు!



శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో ఒకటి మెదడు. బ్రెయిన్ లోని నాడీ కణాలు సరిగ్గా ఉంటేనే.. మనిషి సక్రమంగా ఉండగలడు. మెదడులో ఏ కణాలు దెబ్బతిన్నా.. బ్రెయిన్ సరిగ్గా పని చేయదు. కాబట్టి ఎప్పుడూ బ్రెయిన్ ని యాక్టీవ్ గా ఉండేలా చూసుకోవాలి. సమతుల్య ఆహారం, ఎక్సర్ సైజ్ మెదడును ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మెదడు హెల్దీగా ఉంటే పార్కిన్సన్ వ్యాధి, చిత్త వైకల్యం, అల్జీ మర్స్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. మనం తీసుకునే ఆహారమే బ్రెయిన్ పై ప్రభావాన్ని చూపిస్తాయి. కాబట్టి మనం తీసుకునే ఆహారాల్లో కొన్ని సూపర్ ఫుడ్స్ చేర్చడం వల్ల మెదడు మెమరీ పని తీరుకు సహాయ పడతాయి. మెమరీ సరిగ్గా ఉంటేనే ఏ పని మీదైనా ఏకాగ్రత అనేది పెరుగుతుంది.

**వాల్ నట్స్:** బ్రెయిన్ ని యాక్టీవ్ చేసి, మెమరీని పెంచడంలో వాల్ నట్స్ అనేవి బాగా హెల్ప్ అవుతాయి. వాల్ నట్స్ తినడం వల్ల న్యూరాన్స్, బ్రెయిన్స్ మధ్య కమ్యూనికేషన్ అభివృద్ధి చేస్తుంది. కాబట్టి మెమరీని పెంచుకోవాలంటే వాల్ నట్స్ ని మీ ఆహారంలో ఒక భాగం చేసుకోండి.

**చాక్లెట్స్:** చాక్లెట్స్ తినడం వల్ల నష్టాలే కాదు లాభాలు కూడా ఉన్నాయి. బ్రెయిన్ చురుగ్గా పని చేసేందుకు.. రక్త ప్రసరణ సరిగ్గా ఉండేందుకు మిల్క్ చాలక్లెట్ లేదా డార్క్ చాక్లెట్ హెల్ప్ అవుతాయి. బ్రెయిన్ యాక్టీవ్ గా ఉంటేనే.. ఏకాగ్రత అనేది పెరుగుతుంది.

**ఆకు కూరలు:** ఆకు కూరల్లో విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటుంది. ఆకు కూరలు తినడం వల్ల బ్రెయిన్ పవర్‌కు కావాల్సిన శక్తి అందుతుంది.

**గుడ్లు:** కోడి గుడ్లు అనేది మంచి న్యూట్రీషియన్ ఫుడ్. గుడ్లులో శరీరానికి కావాల్సిన పోషకాలు, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. బ్రెయిన్ సెల్స్ కు హెచ్చరికలనే అందజేసే పోషకాలు.. గుడ్లులో మెండుగా ఉన్నాయి. కాబట్టి ప్రతి రోజూ దీన్ని మన ఆహారంలో భాగంగా చేర్చుకుంటే బోలెడన్ని బెనిఫిట్స్ ఉంటాయి.

**అరటి పండు- యాపిల్:** యాపిల్, అరటి పండులో కూడా శక్తి వంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి అల్జీ మర్స్ రాకుండా రక్షిస్తుంది. బ్రెయిన్ పెరుగుదలకు, మెదడులోని ఫంక్షన్స్ పని చేయడంలో అరటి పండు, యాపిల్ బాగా సహాయ పడతాయి. వీటిని తరచూ తినడం వల్ల బ్రెయిన్ యాక్టీవ్ గా ఉండటమే కాకుండా.. ఆరోగ్యంగా కూడా ఉంటారు.

# లవంగాలతో డయాబెటిస్‌కు చెక్



మధుమేహం లేదా డయాబెటీస్ అనేది జన్యుపరంగా కూడా కలుగుతుంది. సాధారణంగా ఈ వ్యాధి అనారోగ్యకర జీవన శైలి మరియు చెడు ఆహారపు అలవాట్ల వల్ల కలుగుతుంది. భారతదేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధితో చాలా మంది బాధపడుతున్నారు.

మధుమేహం వల్ల అనేక ఇతర వ్యాధుల కూడా కలుగుతాయి. మధుమేహం వ్యాధిగ్రస్థుల్లో ఇన్సులిన్ ముఖ్య పాత్ర వహిస్తుంది. ఇన్సులిన్ అనేది ఒక హార్మోన్.. ఇది బ్లడ్ షుగర్ ని నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ స్రావం పై ప్రభావం పడుతుంది. కావున బ్లడ్ షుగర్ ని నియంత్రించే కొన్ని సాధారణ ఔషదాల గురించి ఇపుడు తెలుసుకుందాం..

సాధారణంగా మన ఇళ్లల్లో.. మసాలా దినుసుగా ఉపయోగించే లవంగాలు షరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి నియంత్రణలో ఉంచటానికి సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజు అనుసరించే డైట్ లో లవంగాలను చేర్చుకోవాలి. ఈ లవంగాలను వంట రుచిని పెంచడానికి ఉపయోగిస్తారు. ఈ లవంగాలను తినడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుందని మనలో కొంత మందికే తెలుసు. లవంగాలు డయాబెటిస్ రోగులకు ఎంతగానో ఉపయోగపడతాయి. లవంగాలు యాంటీ డయాబెటిక్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇన్ని ఔషధగుణాలు కలిగి ఉన్న లవంగాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎలా ఉపయోగపడతాయో ఇపుడు తెలుసుకుందాం.

**మధుమేహ వ్యాధిగ్రస్తులకు లవంగాల వల్ల కలిగే లాభాలు..**

వంటల్లో ఉపయోగించే లవంగాలు యాంటీ డయాబెటిక్ గుణాలు ఉంటాయి. కావున లవంగాలతో చేసిన నూనెని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ మరియు గ్లూకోస్ ప్రతిస్పందన విధానాన్ని మెరుగుపరుస్తాయి.

లవంగాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ప్లీహ గ్రంథి పనితీరును మెరుగుపరచటంలో సహాయపడతాయి. ప్లీహ గ్రంధి అనేది మన శరీరంలో ఇన్సులిన్ ని ఉత్పత్తి చేసే అతి ముఖ్యమైన భాగం. కావున బ్లడ్ షుగర్ ని నియంత్రించుకోవడానికి రోజు లవంగాలను తినడం చాలా అవసరం.

**లవంగాలను ఉపయోగించే విధానం..**

ముందుగా లవంగాలను మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. తరువాత లవంగాల పొడిని ఒక కప్పు నీటిలో వేసి సుమారు 10 నిమిషాల పాటు మరిగించాలి. మరిగేటప్పుడు అందులో అర టీస్పూన్ టీపొడి వేసి కాసేపు అలాగే ఉంచాలి. తరువాత ఆ ద్రవాన్ని వడపోసి అది చల్లబడే వరకు వేచి ఉండాలి. ఆ ద్రవాన్ని తాగాలి.. దీని వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది.

## టమాటాలో పసుపు కలిపి రాస్తే.. మీ ఫేస్ క్షణాల్లో మెరుస్తుంది!



ప్రస్తుతం మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. ఈ క్రమంలో సరైన పోషకాహారం అందక చర్మం నిర్జీవంగా తయారవుతుంది. దీంతో అందవిహీనంగా కనిపిస్తున్నారు. దానికి తోడు గంటల కొద్ది కంప్యూటర్లు, లాప్ ట్యాప్స్, మొబైల్స్ ముందు కూర్చొని పని చేయడం వల్ల ఈ ప్రభావం కూడా ఫేస్ పై పడుతుంది. దీంతో ఫేస్ లో గ్లో లేకుండా ఉంటుంది. అలాగే సరైన సమయం లేకపోవడంతో బ్యూటీ పార్లర్స్ లేదా చర్మ నిపుణుల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఇలా కాకుండా ఒక్కసారి ఇంట్లో నేచురల్ రెమిడీస్ పాటించడం వల్ల క్షణాల్లోనే స్కిన్ ని మెరిపించుకోవచ్చు. ఇలా చేయడం వల్ల డబ్బు కూడా ఆదా అవుతుంది. మరి ఆ టిప్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

టమాటా, పసుపులో చర్మాన్ని కాపాడే చక్కని పోషకాలు ఉన్నాయి. బాగా పండిన టమాటాని తీసుకుని మిక్సీలో వేసి ప్యూరీలా చేసుకోండి. అందులో కొద్దిగా పసుపు వేసు కుని బాగా కలుపు కోవాలి. ఇలా తయా రైన ప్యాక్ ని ముఖా నికి రాసుకుని సున్ని తంగా మసాజ్ చేసు కోవాలి. ఇలా కాసేపు ఆ ప్యాక్ ఆరిపోయాక.. చల్లని నీటితో ముఖాన్ని క్లీన్ చేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ ని అప్లై చేయండి. ఇలా చేస్తే స్కిన్ బ్రైట్ గా, షైనీగా ఉంటుంది.

అయితే కొంత మందికి టమాటా పడదు. దీంతో అలర్జీ సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి ఈ ప్యాక్ అప్లై చేసే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం చాలా మంచిది. ముందుగా ఈ ప్యాక్ ని కొద్దిగా చేతులకు వేసుకోవడం మంచిది. ఎలాంటి అలర్జీ, దురద, దద్దుర్లు లేకపోతే అప్పుడు ముఖానికి కూడా అప్లై చేసుకోవచ్చు.

ఒక చిన్న బౌల్ లోకి కొద్దిగా చక్కెర, టమాటాను రౌండ్ గా కట్ చేసి తీసుకోండి. ఇప్పుడు సగం టమాటాను తీసుకుని దానిపై చక్కెర వేసి ముఖానికి చాలా సున్నితంగా అప్లై చేయండి. ఇలా ముఖం, కాళ్లు, చేతులు మీద స్క్రబ్ చేయండి. ఇలా చేయడం వల్ల ఫేస్ పై దుమ్ము, దూళి, డెడ్ స్కిన్ సెల్స్ పోయి.. స్కిన్ మెరుస్తుంది. ఇలా వారానికి ఒక్కసారి చేసినా స్కిన్ ఇంప్రూవ్ మెంట్ ఖచ్చితంగా ఉంటుంది. ఈ టిప్ ని ఎలాంటి వారికైనా బాగా సూట్ అవుతుంది.

# గ్లాసు పాలలో అర చెంచా నెయ్యి కలిపి తాగితే....



పాలు మరియు నెయ్యి యొక్క ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు బాగా తెలుసు. అయితే, మనం వాటిని కలిపి తీసుకుంటే ఏమి జరుగుతుందో మనకు తెలియదు. వీటిని కలిపితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే గొప్ప ఆరోగ్య పానీయాన్ని తయారుచేస్తారు.

పాలలో ఐరన్, ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం మరియు విటమిన్లు ఎ, డీ, బి-6, ఇ మరియు కె ఉన్నాయి. పాలలో కొవ్వు పరిమాణం దాని రకాన్ని బట్టి మారుతుంది, అది ఆవు లేదా గేదె పాలు.

నెయ్యిలో కొవ్వులో కరిగే విటమిన్లు ఎ, డి, ఇ మరియు కె ఉన్నాయి. ఫిలోనా పద్ధతిని ఉపయోగించి తయారు చేసిన నెయ్యి పోషకాలను చెక్కుచెదరకుండా ఉంచుతుంది కాబట్టి ఆవు నెయ్యి చాలా ఆరోగ్యకరమైనది. నెయ్యి మంచి కొవ్వుల యొక్క అద్భుతమైన మూలంగా కూడా పిలువబడుతుంది.

**రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది**

పాలు మరియు నెయ్యి రెండూ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడే పోషకాలను కలిగి ఉంటాయి. నెయ్యి జీర్ణాశయంలోని మలినాలను తొలగిస్తుంది, శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది మరియు సహజ భేదిమందుగా పనిచేస్తుంది.

రోగనిరోధక శక్తి ఎక్కువగా ప్రేగు ద్వారా ప్రభావితమవుతుంది. నెయ్యి మరియు పాలు రెండూ పేగులకు మేలు చేస్తాయి కాబట్టి నెయ్యి-పాలు కలయిక రోగనిరోధక శక్తికి మంచిది.

**బరువును నిర్వహిస్తుంది**

నెయ్యి మితంగా తీసుకుంటే బరువు నిర్వహణలో సహాయపడుతుంది. నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు ఆకలిని అరికట్టడానికి, సంతృప్తిని పెంపొందించడానికి మరియు అతిగా తినే అవకాశాన్ని తగ్గిస్తాయి.

పాలలోని ప్రోటీన్‌తో కలిపినప్పుడు, ఇది సంతృప్తికరమైన మరియు పోషకమైన పానీయంగా మారుతుంది, భోజనం మధ్య అనారోగ్యకరమైన స్నాక్స్‌లను నివారిస్తుంది.

**చర్మం మరియు జుట్టు ఆరోగ్యం**

పాలు మరియు నెయ్యి మాయిశ్చరైజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. పసుపు పాలతో నెయ్యి కలిపి సిప్ చేయడం వల్ల చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి మరియు దాని మెరుపును పునరుద్ధరించడానికి సిఫార్సు చేయబడింది. శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా, ఈ కలయిక చర్మం దద్దుర్లు మరియు మోటిమలు చికిత్సలో సహాయపడుతుంది.

**జీర్ణ ఆరోగ్యం**

నెయ్యి దాని జీర్ణ ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇందులో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది, ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్.

కోలోనోసైట్లు బ్యూటిరేట్ ద్వారా ప్రేరేపించబడతాయి మరియు ఈ కణాలు మంచి గట్ సూక్ష్మజీవుల పెరుగుదలకు ఆక్సిజన్-రహిత వాతావరణాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. ఇది గట్ బ్యాక్టీరియా, గట్ సెల్స్ మరియు ఇన్ఫ్లమేషన్ యొక్క ఆరోగ్యాన్ని నిర్వహిస్తుంది.

పాలతో కలిపి తీసుకుంటే, నెయ్యి పాలలోని జీర్ణ లక్షణాలను మెరుగుపరుస్తుంది, లాక్టోస్ అసహనం లేదా పాల ఉత్పత్తులను జీర్ణం చేయడంలో ఇబ్బంది ఉన్నవారికి జీర్ణక్రియను సులభతరం చేస్తుంది.

**ఎముకల ఆరోగ్యం**

పాలు కాల్షియం యొక్క అద్భుతమైన మూలం, బలమైన ఎముకలు మరియు దంతాలకు అవసరమైన ఖనిజం. విటమిన్ డి కలిగిన నెయ్యితో కలిపితే, కాల్షియం శోషణ పెరుగుతుంది. కాల్షియం శోషణ మరియు ఎముకల ఆరోగ్యంలో విటమిన్ డి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

నెయ్యి అనేది కీళ్ల మంటను తగ్గించడంలో సహాయపడే ఒక ప్రసిద్ధ కందెన. పాలు తింటే ఎముకలను బలపరిచే ప్రయోజనాలు కూడా అంతే అద్భుతంగా ఉంటాయి.

**ముందు జాగ్రత్త చర్యలు**

చాలా ఆరోగ్యకరమైనది మరియు పోషకమైనది అయినప్పటికీ, పాలు మరియు నెయ్యి మిశ్రమాన్ని ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. మొదట, పాలు మరియు నెయ్యి రెండింటిలో లాక్టోస్ ఉన్నందున లాక్టోస్ అసహనం ఉన్న వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి.

బరువును కొనసాగించాలని చూస్తున్నవారు నెయ్యి యొక్క క్యాలరీ సాంద్రతను గుర్తుంచుకోవాలి ఇది మితంగా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, అధికంగా తీసుకోవడం బరువు పెరగడానికి దోహదం చేస్తుంది.

శాకాహారులు లేదా కొన్ని వైద్య పరిస్థితులు ఉన్నవారు వంటి నిర్దిష్ట ఆహార పరిమితులు లేదా సున్నితత్వం ఉన్న వ్యక్తులు వోట్, సోయా లేదా బాదం పాలు వంటి ప్రత్యామ్నాయాలను ప్రయత్నించవచ్చు.

**ఎంత తీసుకోవాలి?**

పాలు మరియు నెయ్యి కలయిక అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, వాటిని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. నెయ్యి కొవ్వు పదార్థాల కారణంగా క్యాలరీలను కలిగి ఉంటుంది మరియు అధిక వినియోగం బరువు పెరగడానికి దారితీస్తుంది.

నెయ్యి కోసం సిఫార్సు చేయబడిన మోతాదు సాధారణంగా రోజుకు ఒకటి నుండి రెండు టేబుల్ స్పూన్లు. మీ పాలలో నెయ్యి కలపడానికి ముందు అర టీస్పూన్ నుండి చిన్నగా ప్రారం భించండి. కొన్ని రోజుల తర్వాత క్రమంగా మోతాదు పెంచండి.

పాలు రోజువారీ తీసుకోవడం వయస్సు, లింగం మరియు ఆహారం ఆధారంగా మారుతుంది.

## చిటికెడు పసుపును గోరువెచ్చటి నీటిలో వేసి తాగితే?



పసుపు. ప్రతి కూరలోనూ ఈ పసుపు లేకుండా పూర్తి కాదు. ఆయుర్వేదంలో పసుపు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో వున్నాయి. ఈ పసుపు చేసే మేలు ఏమిటో తెలుసుకుందాము. పసుపు నీటిని తాగటం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరగవుతుంది. పసుపు నీటిలో యాంటి ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల గ్యాస్ సమస్య తగ్గుతుంది.

కడుపులో మంట, చికాకులను తగ్గించుకోవాలంటే పసుపు నీటిని తాగుతుండాలి. కీళ్ల నొప్పులను తగ్గించుకునేందుకు పసుపు నీటిని తాగుతుంటే ప్రయోజనం వుంటుంది. పసుపు నీటిని తాగితే కాలేయ సమస్యలు క్రమంగా తగ్గుతాయి.

శరీరంలోని మలిన పదార్థాలను వదలగొట్టడంలో పసుపు బ్రహ్మాండంగా పనిచేస్తుంది. నిమ్మ, పసుపు, తేనె మిక్స్ చేసి ముఖానికి రాసుకుంటే కాంతివంతంగా వుంటుంది.

# కొవ్వు కరిగించే వాటర్ ఫాస్టింగ్, ఎలా చేయాలి?



ఈ రోజుల్లో శరీరంలో కొవ్వు పేరుకుపోయి ఇబ్బందిపడేవారి సంఖ్య పెరిగిపోతుంది. అలాంటి వారు వాటర్ ఫాస్టింగ్ చేస్తే కొవ్వు కరిగించుకోవచ్చని నిపుణులు చెపుతారు. ఐతే దాన్ని ఎలా చేయాలో తెలుసుకుందాము. వాటర్ ఫాస్టింగ్ అనేది ఒక రకమైన ఉపవాసం, దీనిలో నీరు మాత్రమే త్రాగడానికి అనుమతించబడుతుంది. ఈ రకమైన ఉపవాసంలో సదరు వ్యక్తి ఘన ఆహారానికి దూరంగా ఉండాలి. కొవ్వును కరిగించుకునేందుకు నీటి ఉపవాసం మంచి మార్గమని పరిశోధకులు నివేదించారు.

నీటి ఉపవాసం 24 నుంచి 72 గంటలు ఉంటుంది. అయితే, దీనికి ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదు. ఈ ఉపవాసం మధుమేహం, క్యాన్సర్, గుండె, బీపీ, నరాల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఉపవాస స్థితిలో, ఏ ఆహారాన్ని తీసుకోని తర్వాత శరీరంలో కార్బోహైడ్రేట్ల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. దాంతో శక్తి కోసం శరీరం ఘనీభవించిన కొవ్వును ఉపయోగిస్తుంది. దీని వల్ల కొవ్వు పూర్తిగా తగ్గిపోతుంది.

ఈ ఉపవాసం చేయడానికి ముందు ఖచ్చితంగా నిపుణుడిని సంప్రదించాలి. దీన్ని ప్రారంభించబోతున్నట్లయితే, 2 నుండి 3 రోజులు తక్కువగా తినాలి. అధ్యయనం ప్రకారం, వాటర్ ఫాస్టింగ్ సరిగ్గా చేస్తే, ప్రతిరోజూ 0.9 కిలోల బరువు తగ్గవచ్చు.

# షాంపూ చేసే ముందు ఇలా చేస్తే జుట్టు భలేగా పెరుగుతుంది!

ప్రతి ఒక్కరికి జుట్టు అందంగా, ఒత్తుగా, నల్లగా ఉండాలని కోరుకోని వారుండరు. అందుకు హెయిర్ కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటారు. అయితే జుట్టు ఊడడానికి అనేక కారణాలు ఉన్నాయి. పోషకాహారం తీసుకోకపోడం, అనారోగ్య సమస్యలు, హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్, నీటి కాలుష్యం ఇలా అనేక కారణాల జుట్టు అనేది రాలిపోతూ ఉంటుంది. జుట్టు రాలిపోతూ ఉంటే మానసికంగా కూడా ఒత్తిడికి గురవుతూ ఉంటారు. దీని ఖరీదైన షాంపూలతో పాటు సెలూన్స్ కి వెళ్లి హెయిర్ కేర్ తీసుకుంటూ ఉంటారు. ఇది కూడా మంచి విషయమే అయినా.. కొన్ని రకాల టిప్స్ పాటిస్తే మాత్రం ఎక్కువ ఖర్చు పెట్టకుండా అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. అలాగే హెడ్ బాత్ చేసే ముందు కొన్ని టిప్స్ పాటిస్తే.. హెయిర్ ని అందంగా మెరిసేలా చేస్తుంది.

**ఆయిల్:** తల స్నానం చేయడానికి ముందు ఎప్పుడూ నూనె రాయాలి. నూనె రాయడం వల్ల జుట్టు అనేది తేమగా ఉంటుంది. దీంతో జుట్టు పొడిబారిపోదు. అందుకే షాంపూతో తల స్నానం చేసే ముందు కొబ్బరి నూనె లేదా ఆలీవ్ ఆయిల్ తో జుట్టుకి మసాజ్ చేయండి. తర్వాత షాంపూ చేస్తే జుట్టు షైనీగా మెరుస్తుంది.

**దువ్వడం:** తల స్నానం చేసే ముందు జుట్టుని దువ్వుతూ ఉండాలి. ఎలాంటి చిక్కులు లేకుండా దువ్వితే.. హెడ్ బాత్ చేసేటప్పుడు చిక్కులు పడకుండా ఉంటాయి. సన్నగా ఉండే దువ్వెన తో కాకుండా.. కాస్త వెడల్పుగా ఉండే పండ్ల దువ్వెనతో జుట్టును బాగా దువ్వాలి. ఇలా చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది.



**గోరు వెచ్చని నీరు:** తల స్నానం చేసే ముందు షాంపూని నేరుగా తలపై పెట్టకుండా ముందు గోరు వెచ్చని నీటితో లేదా చల్లని నీటితో తలను మొత్తం తడపాలి.

**షాంపూని నేరుగా వాడకండి:** చాలా మంది షాంపూని నేరుగా తలపై రాస్తారు. ఇలా కాకుండా మీరు తీసుకునే షాంపూని కొద్దిగా మగ్గులో వేసి, వాటర్ వేసి నురగలా వచ్చేలా చేయాలి. ఇలా తల స్నానం చేస్తే జుట్టు సిల్కీగా ఉండటమే కాకుండా.. పొడి బారకుండా సాఫ్ట్ గా ఉంటుంది.

**షాంపూని తక్కువగా వాడండి:** జుట్టుకి షాంపూని వాడేటప్పుడు.. మీకు సరిపోయే దాన్ని ఎంచుకోండి. ఎక్కువగా షాంపూ వేస్తే జుట్టు బలహీనమై, పొడిబారి పోతుంది. దీంతో త్వరగా జుట్టు ఊడిపోయే ప్రమాదం ఉంది. తలకు షాంపూ నురగ పోయేంత వరకూ నీటితో క్లీన్ చేయండి.

## ప్రపంచ విశ్వశాంతిని కాంక్షస్తూ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పట్టణ లోని శ్రీ విద్యా సర్వమంగళ దేవి పీఠంలో ప్రత్యేక పూజలు చేశారు. సర్వమంగళ దేవి పీఠం వ్యవస్థాపకులు కాళిదాస్ శర్మ శాస్త్రవేత్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యేని ఆశీర్వదించి మంచి పరిపాలనలో ఆయనకు దేవుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు . ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయబాబు, నాయకులు కోల మధు, కౌన్సిలర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 30న ఆంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ప్రదమ వార్షికోత్సవ సందర్భంగా నాయుడుపాలెం మరియు ముత్యాలమ్మ పాలెం పంచాయతి పరిధిలో గల హనుమాన్ నగర్, సమ్మంగి పాలెం,జాలారి పేట, మంగప్పయ్యగారి ఊరు, కోరంగి పాలెం గ్రామాల ఆద్వర్యంలో ఈనెల 30 ఆదివారం శ్రీ అభయాంజనేయ స్వామి వారి గుడి దగ్గర తెల్లవారిజామున 4గంటల నుండి పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.అలాగే ఆదివారం మధ్యాహ్నం12 గంటలనుండి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కావున భక్తులు, ప్రజలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ,ఎస్. ఇ.ఆర్. పి. ఎన్. ఆర్.ఐ. వ్యవహారా ల శాఖామాత్యులుగా నియమితు లైన కొండపల్లి శ్రీనివాస్‌ని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ విజయ నగరం లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా పీవీ 104వ జయంతి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలిలో గల పీవీ కాంప్లెక్స్ వద్ద మాజీ ప్రధాని, భారతరత్న పీవీ.నరసింహారావు 104వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యలమంచిలి పట్టణములో పీవీ కాంప్లెక్స్ లో గల పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా స్థానిక గాయత్రి సేవ ట్రస్ట్ వేద పాఠశాల ఆధ్వర్యంలో పీవీ విగ్రహానికి పుష్ప మాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పట్టణ జనసేన అధ్యక్షుడు బొద్దపు శ్రీను మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రి అయిన తొలి తెలుగు వాడు, బహు భాషా కోవిదుడు అన్నారు.నరసింహారావు ప్రధానమంత్రి గానే కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా,కేంద్రంలో ఆరోగ్య శాఖ మంత్రిగా,మానవ వనరుల శాఖ మంత్రిగా, ఆర్థికమంత్రిగా,రక్షణశాఖ మంత్రిగా పనిచేసి తెలుగువారి ఘనతను మరింత పెంచారన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు గొర్లె నానాజీ మాట్లాడుతూ ఐదు సార్లు లోకసభ కు ఎన్నికైన పీవీ ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశంలో సరళ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పి దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు.ఇటువంటి మహనీయుణ్ణి స్మరించుకోవడం ,వారి బాటలో నడవడం యువత నేర్చుకోవాలని హితవు పలికారు.అనంతరం పీవీకి అంజలి ఘటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి సేవ ట్రస్ట్ కార్యదర్శి పెద్దింది సూర్యనారాయణ మూర్తి, గోశాల చైర్మన్ రాచకొండ పట్టాభి రామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.గుప్త , జనసేన సీనియర్ నాయకులు కె. నరేష్, లవుడు లోవరాజు, గుర్రాల శేఖర్, సుందరపు బాబ్జి, ట్రస్ట సభ్యులు రాచకొండ శ్రీనివాస్ శర్మ, ఎస్ .వెంకటేష్, భాగవతుల సాయి,ని.హెచ్.సంతోష్, రాయవరపు రాజు, ఆకొండి సాయి, ఆకొండి బాబీ,వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధి కి కృషి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో రైతు ప్రభుత్వం ఉందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట నీటిని ఖరీఫ్ పంటకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా శివారు భూములకు కూడా నీరు అందుటకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపర భగీరధుడని, తోటపల్లి ప్రాజెక్ట్ ను ప్రారంభించి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలను సస్యశ్యామలం చేసారని తెలిపారు. తోటపల్లి, జంఝావతి ప్రాజెక్టులు, పూర్ణపాడు - లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేయుటకు ప్రయత్నిస్తున్నామని ఆమె చెప్పారు. రైతులు రెండు పంటలు పండించుకోవచ్చన్నారు. వలసలు వెళ్ళే అవసరం ఉండరాదని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి పాలనాదక్షులని, రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా 70 శాతం పనులు పూర్తి అయ్యాయని, గత ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి ప్రగతి లేదని చెప్పారు. సాగునీటికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. ఐటీడీఏ లు పూర్తి స్థాయిలో పనిచేయుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ప్రజలు తమ సమస్యలను తనకు, శాసన సభ్యులకు తెలియజేయవచ్చని ఆమె అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని, అవసరమైన నిధులను తీసుకువచ్చుటకు ముఖ్యమంత్రిని కూడా కలుస్తామని చెప్పారు. ఏనుగుల తరలింపుకు గతంలో వలె ఆపరేషన్ గజ వంటి కార్యక్రమం నిర్వహించుటకు ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టినట్లు ఆమె తెలిపారు.ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం చట్టాల పేర్లు మార్చడం సహేతుకం కాదు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలీస్, న్యాయ వ్యవస్థలని బలోపేతం చేయకుండా చట్టాల పేర్లు ఇంగ్లీష్ నుండి హిందీలోకి మార్చడం సహేతుకం కాదని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వి. రామాంజనేయరావు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా ప్రకాశ రావు పేట లో గల విశాఖ జిల్లా కోర్టు గేటు ఎదుట గురువారం న్యాయవాదులు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ)లోని మూడు కీలకమైన క్రిమినల్ చట్టాలను కేంద్రం వివాదాస్పదంగా మారుస్తుందని విమర్శించారు.

గత సంవత్సరం పార్లమెంటు సమావేశంలో ఈ మూడు కీలక చట్టాల్లో మార్పులు చేస్తూ చట్టాల పేర్లు కూడా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి, చర్చ జరపకుండా రాష్ట్రపతి ఆమోదం చేయించి, ప్రస్తుతం అమల్లోకి తీసుకొస్తుంది అన్నారు. అనాదిగా ఇంగ్లీష్ పేర్లతో చలామని అవుతున్న ఈ చట్టాలు హిందీలో పేరు పెట్టడం వెనక సహేతుకమైన కారణం లేదని తెలిపారు. దీనివల్ల దేశంలో ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో న్యాయవ్యవస్థ అనేక సవాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

దేశంలో ఇటీవల హింసాత్మక నేరాలు, సైబర్ నేరాలు ,మాదకద్రవ్యాలకు సంబంధించి నేరాలు, మహిళలపై దాడులు కూడా పెరిగాయని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో నేరాల సంఖ్య తగ్గించే విధంగా పోలీస్ వ్యవస్థలను బలోపేతం చేసి సత్వర న్యాయం బాధితులకు జరిగేలా చూడాలని సూచించారు.

వీటి మీద దృష్టి పెట్టకుండా ప్రభుత్వం చట్టాలకు మార్పు తేవడం వల్ల గాని, పేర్లు మార్చడం వల్ల గాని ఎటువంటి ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థలో సమూలంగా మార్పులు జరిపి, పోలీస్ సిబ్బందిని పెంచి, పోలీసులకు కేసులు విచారణలో కావలసిన నైపుణ్యం శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే న్యాయస్థానాలు, న్యాయమూర్తుల సంఖ్య, దిగువ కోర్టో సిబ్బందిని కూడా పెంచాలన్నారు. ఈ చట్టాల అమలును అఖిల భారత న్యాయవాదుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసనలో జిల్లా అధ్యక్షుడు అల్లు సురేష్ కుమార్, కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## చంద్రబాబు భువనేశ్వరి లకు వారి చిత్రపటాన్ని బహుకరించిన జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వర రావు ఉండవల్లిలో వారి స్వగృహములో కలుసుకొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకి, భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అనకాపల్లి కి చెందిన ప్రముఖ శిల్పి కామదేను ప్రసాద్ రూపొందించిన చంద్రబాబు నాయుడు భువనేశ్వరి దంపతుల ఫొటో ఫ్రేమ్ ను చంద్రబాబు నాయుడు భువనేశ్వరి దంపతులకు బహుకరించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు.

శుక్రవారం రెండవ జోన్ ఆరిలోవ భరత నగర్ టిఐసి పాయింటులో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 15వ వార్షికోత్సవ మహోత్సవంలో మేయర్ దంపతులు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని, అలాగే నగర అభివృద్ధి జరిగేటట్లు చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక సేవకులు ఆలయ ప్రెసిడెంట్ పైడి అప్పన్న తో పాటు కమిటీ సభ్యులు నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఎదుటలొంగిపోయిన మిలీషియా సభ్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎదుట నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీ గాలికొండ దళానికి చెందిన నలుగురు మిలీషియా సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ నల్లబెల్లి గ్రామానికి చెందిన మిలీషియా కమాండర్ తాంబేలు సాయిరాం అలియాస్ డొంబు , అన్నవరం గ్రామానికి చెందిన మిలీషియ సభ్యుడు వంతల కిరణ్ అలియాస్ శ్రోమణి, తాంబేలు రమేష్, తూములోవ గ్రామానికి చెందిన కొర్రా బాబురావు అలియాస్ సీరు కొయ్యూరు సీఐ వెంకటరమణ మంప ఎస్సై లోకేష్ కుమార్ చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ల సమక్షంలో జిల్లా ఎస్పీ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు.

వరుస ఎదురు కాల్పులు సరెండర్లు మరియు అరెస్టుల వలన గాలికొండ ఏరియాలో దిశా నిర్దేశం చేసే నాయకత్వం పార్టీలో లేకపోవడం, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో పోలీస్ శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మంచి చెడుల గురించి వివరించడం, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండడం, గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై జనజీవన స్రవంతిలో జీవించేందుకు దళాన్ని వీడి స్వచ్ఛందంగా ఎస్పీ ఎదుట లొంగిపోయినట్లు మిలీషియా సభ్యులు పేర్కొన్నారు. మిలీషియా సభ్యులలో పరివర్తన తీసుకువచ్చి స్వయంగా లొంగిపోయే విధంగా మార్పు తీసుకొచ్చిన సీఐ వెంకటరమణ ఎస్సై లోకేష్ కుమార్ లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఏఎస్పీ ప్రశాంత్ శివ కిషోర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీఐలకు ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవుడు, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అజ్ఞాతవ్యక్తి

కొన్ని సంవత్సరాల క్రితం నవంబర్ నెలలో ఒక శనివారం నాడు జోరున వర్షం పడుతోంది..ఆరోజుల్లో మొగిలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిరం చుట్టూరా సిమెంట్ రోడ్డు లేదు..శ్రీ స్వామివారి మందిరం లో కూడా కేవలం గర్భాలయం, ముందర మంటపం..వీటి చుట్టూ రేకులతో వేసిన చిన్నపాటి పందిరి లాంటి ఏర్పాటు తప్ప మరేమీ లేదు..వర్షం వస్తే..శ్రీ స్వామివారి మందిర దర్శనార్థం వచ్చిన భక్తులు ఉన్న ఆ కొద్దిపాటి రేకుల క్రింద తలా దాల్చుకోవాలి..లేదా మంటపం లో ఉండాలి..అదీ పరిస్థితి..ఆ శనివారం నాటి ఉదయం నుంచే వర్షం మొదలై..మరి కొద్ది గంటల్లో ముసురు పట్టినట్టు ధారగా కురుస్తోంది..ఇక ఈ వారం భక్తుల రాక లేనట్లే అని నేనూ, మా సిబ్బందీ ఒక నిర్ణయానికి వచ్చాము..మధ్యాహ్నం మూడు గంటల వేళ కొద్దిగా వర్షం తగ్గింది..అప్పటికి మాలకొండ కు వచ్చిన భక్తులు చాలా మంది మొగిలిచెర్ల ప్రయాణం వాయిదా వేసుకొని వెనక్కు వెళ్లిపోయారు..మరో అరగంట తరువాత.. మందిరం ముందు ఒక ఆటో వచ్చి ఆగింది..అందులోంచి ఐదారుగురు దిగారు..వాళ్ళు మందిరం వద్దకు వచ్చిన మరుక్షణమే మళ్లీ వర్షం మొదలైంది..అందరూ గబ గబా మంటపం లోకి వచ్చేసారు..ఆరోజు పల్లకీసేవ లో కేవలం పల్లకీ వద్ద అర్చన మాత్రం చేసి..ప్రదక్షిణాలు చేసే వీలు లేనందున ఆపేసాము..ఉన్న కొద్దిమంది భక్తులూ అన్నదాన సత్రం వద్దకు వెళ్లి భోజనం చేసి..తిరిగి మంటపం లో వచ్చి పడుకున్నారు..

ప్రక్కరోజు ఆదివారం నాడు కూడా వర్షం తగ్గలేదు..భక్తులూ పెద్దగా రాలేదు..ఆరోజు మధ్యాహ్నం స్వామివారికి నైవేద్యం పెట్టి, హారతి ఇచ్చిన తరువాత మా సిబ్బంది నా వద్దకు వచ్చి.."అయ్యా..నిన్న మధ్యాహ్నం మాలకొండ నుంచి వచ్చిన వాళ్లలో ఒకతను ఒక విధంగా ప్రవర్తిస్తున్నాడు..అతను పిచ్చివాడో..లేక ఏదన్నా మానసిక సమస్యతో ఉన్నాడో తెలీదు..రాత్రి కూడా అందరూ మందిరం లో పడుకుంటే..అతను మాత్రం బావి ప్రక్కన నాపరాళ్ల మీద పడుకున్నాడు..వర్షం వస్తున్నా లేచి లోపలికి రాలేదు. .ఒకరిద్దరు అతనిని లోపలికి రమ్మనమని చెప్పినా విని ఊరుకున్నాడు..ఉదయాన్నే లేచి..మన్నేరు వద్దకు వెళ్ళొచ్చాడు..అతని ప్రవర్తన కొద్దిగా తేడాగా ఉంది.." అన్నారు.."ప్రస్తుతం అతను ఎక్కడ వున్నాడు..?" అని అడిగాను.."ఇందాక హారతి ఇచ్చేటప్పుడు..చాలా బుద్ధిగా అటు దక్షిణం వైపు రేకుల క్రింద వున్నాడు..హారతి ఇవ్వడం పూర్తి కాగానే బైటకు వెళ్ళిపోయాడు.." అని చెప్పారు.."ఈసారి అతను లోపలికి వస్తే..నాకు చెప్పండి.." అని అన్నాను..సరే అన్నారు..

ఆరోజు సాయంత్రం దాకా ఆ వ్యక్తి ఎవ్వరికీ కనబడలేదు.. నేనూ ఆ విషయం మర్చిపోయాను.. సాయంత్రం ఆరు గంటల హారతి వేళ..అతను మళ్లీ మందిరం లో కనబడ్డాడు.. మంటపం లో నుంచే హారతి ఇవ్వడం శ్రద్ధగా చూసాడు..హారతి పూర్తి కాగానే..అతనిని పిలువమని మా సిబ్బందికి చెప్పాలని నేను అనుకొంటూ వుండగానే..అతను నేరుగా నేను కూర్చున్న చోటుకి వచ్చి..నాకు కొద్ది దూరం లో నిలబడ్డాడు..మాసిన చొక్కా..పంచె..పెరిగిన గడ్డం..చింపిరి జుట్టూ..ఇదీ అతని ఆహార్యం..కానీ కళ్ళలో ఏదో తెలీని వెలుగు ఉన్నది..సన్నగా..పొడుగ్గా వున్నాడు..ఎందుకో తెలీదు.." బాలోన్మత్త పిశాచ వేషాయ.." అనే మాట గుర్తుకు వచ్చింది.. ఇతను అవధూత కాదు కదా..అనే సందేహం కలిగింది.. గబుక్కున నేనూ లేచి నిల్చొని.. "బాబూ.. మీరెవరు?.. ఏ ఊరు..?" అని అడిగాను..అది కూడా ఏదో అడగాలి కాబట్టి ఆడిగినట్లుగా ఉందని నా మనసుకు తోచింది..

"ఇప్పుడు ఆ వివరాలు అవసరమా నీకు?..నీతో నేను మాట్లాడాలని అనుకున్నాను..నువ్వు నన్ను ప్రశ్నిస్తున్నావు.. బాగుంది..సరేలే..నేను చెప్పేది చెపుతాను..ఆనక నీ ఇష్టం.." అన్నాడు..నేనేమీ మాట్లాడలేదు..మళ్లీ అతనే.."ఇక్కడ పూజా విధానం లో కొద్దిగా మార్పులు చేయాలి..మీ పూజారులు సరిగ్గా చేయడం లేదు..హారతి ఇచ్చే పద్ధతి మార్చాలి..అది చెప్పాలని వచ్చాను..భోజనం మాత్రం బాగుంది..అందరికీ పెడుతున్నావు.. కానీ గుడిలోనే..కొన్ని పద్ధతులు మార్చుకోవాలి.." అన్నాడు.." ఈ పద్ధతులు ఇప్పుడు నేను ఏర్పాటు చేసినవి కాదు.. మొదటినుంచీ ఉన్నవే..మా నాన్నగారి నిర్వహణలో కూడా ఇలానే పాటించేవారు..నేను కూడా వాటినే కొనసాగిస్తున్నాను.." అన్నాను..పెద్దగా నవ్వి.."మీ అమ్మా నాయనా వాళ్ళు ఆ స్వామిని నేరుగా తమ దగ్గర ఉంచుకొని భోజనం పెట్టారు..అందుకని వాళ్ళ నిర్వహణలో స్వామివారికి ఏవిధంగా సేవలు చేసినా చెల్లుబాటు అవుతుంది..ఇప్పుడు ఈ మందిరం గుడిగా మారుతున్నది..అందుకని పద్ధతులు కూడా మారాలి..నువ్వు శ్రద్ధ చూపించి ఈ పద్ధతులు మార్పు చెయ్యి.." అన్నాడు..

అతను నాతో మాట్లాడినంత సేపూ..ఒక నిర్లక్ష్య ధోరణిలో చెప్పినట్టు లేదు..నాకేమి జవాబు ఇవ్వాలో కూడా తెలియలేదు.."సరే మీరు చెప్పినట్టే చేస్తాను..పండితుల సలహా తీసుకుంటాను..మార్పులు చేస్తాను.." అన్నాను.." నువ్వు ఎక్కడికో పోయి పండితులను తీసుకురావొద్దు.. వాళ్లే వస్తారు..అన్నీ చెపుతారు..అవి పాటించు..అది చాలు.." అన్నాడు..సరే అన్నాను..వెనక్కు తిరిగి వెళ్ళిపోయాడు..మళ్లీ మంటపం లో ఒక మూల కూర్చున్నాడు..మరో అరగంట తరువాత..అతను లేచి వెళ్ళిపోయాడు..అదే సమయం లో బస్సు వచ్చింది..అతను బస్సు ఎక్కడం చూసాను..కనీసం అతని పేరు కూడా తెలుసుకోలేక పోయాను..

ఆ తరువాత రెండు నెలలకే..మందిరం లో నిర్వహిస్తున్న పూజా విధానం మొత్తం సమూలంగా మారిపోయింది.. మాలకొండకు వచ్చిన వేదపండితులు..మొగలిచెర్ల లోని శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరాన్ని చూడాలని అనుకోవడం.. వారు రావడం..మా అర్చకస్వాములు..తాము చేస్తున్న పూజావిధానాన్ని వారికి వివరించడం..వారు మార్పులు సూచించడం..అంతా ఒక్క రోజులో జరిగిపోయింది..సరిగ్గా ఆరోజు అతను చెప్పినట్టే.."నువ్వు ఎక్కడికీ పోవొద్దు..వాళ్లే వస్తారు.." అన్నట్లుగానే జరిగింది..ఇంతకూ ఆ అజ్ఞాతవ్యక్తి ఎవరో నాకూ మా సిబ్బందికి ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్న గానే మిగిలిపోయింది..సమాధి లో నిశ్చలంగా కూర్చున్న స్వామివారికే అతని వివరాలు తెలియాలి అని మా మనస్సులో సరిపెట్టుకున్నాము.

## కొత్తూరు నరసింహారావు పేటలో మంచినీటి సరఫరా పరిశీలన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 84 వ వార్డు కొత్తూరు నర్సింగరావుపేట గ్రామంలో మంచినీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో 84వ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయణ వారి సిబ్బందితో కలిసి వీధి వీధి తిరిగి పరిశీలన చేశారు. కొన్ని పైపులుకు టాప్స్ లేకపోవడం వల్ల వాటర్ సప్లై జరిగినప్పుడు నీరు వృధాగా పోతుందని తక్షణమే వాటికి ఏర్పాటు చేయాలని ఏఈ కు నీలాబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సత్యనారాయణ, కే అప్పలకొండ , అప్పలరాజు , దుర్గాప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## థాంక్యూ సర్'.. అన్నందుకు విమానం దించేశారు



విమాన ప్రయాణానికి సిద్ధమైన ఓ ప్రయాణికురాలికి చేదు అనుభవం ఎదురైంది. మహిళా సిబ్బందిని పొరపాటున 'సర్' అన్నందుకు విమానం నుంచి దించేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంలో చోటుచేసుకుంది.

అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఆస్టిన్ బయలుదేరేందుకు విమానం సిద్ధమైంది. టెక్సాస్‌కు చెందిన జెన్నా లాంగోరియా తన కుమారుడు, తల్లితో విమానం ఎక్కే సమయంలో సిబ్బంది బోర్డింగ్ పాస్‌ను అందించారు. దీంతో మహిళా అటెండెంట్‌ను పొరపాటుగా పురుషునిగా భావించి.. 'థాంక్యూ సర్' అని తెలిపింది. దీంతో ఆమె ఆగ్రహానికి గురైంది. ప్రయాణికురాలి తల్లిని, బిడ్డను లోనికి వెళ్లకుండా ఆపేసింది.

అదే సమయంలో జెన్నా మరో మేల్ ఫ్లైట్ అటెండెంట్ సాయం కోరింది. తన తల్లి, కుమారుడిని ఆయన గేట్ వద్ద ఆపేశారని ఫిర్యాదు చేసింది. దీంతో ఆ మేల్ ఫ్లైట్ అటెండెంట్.. ఆ సిబ్బంది 'ఆయన' కాదు 'ఆమె' అని బదులిచ్చారు. తన తప్పును తెలుసుకుని ఆ మహిళా సిబ్బందికి క్షమాపణలు చెప్పేందుకు ప్రయత్నించినా వినిపించుకోకపోగా.. విమానం నుంచి దింపేశారని సోషల్ మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## కూలిన టెర్మినల్ పైకప్పు



దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని విమానాశ్రయంలో టెర్మినల్-1 పైకప్పులో కొంతభాగం కూలి, ట్యాక్సీలు సహా పలు కార్లపై పడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఆరుగురు గాయపడ్డారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్వయంగా ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా తీవ్రమైన ఘటన అని వ్యాఖ్యానించారు.

"ఇక్కడ మీకు ఒక విషయం స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. ఈరోజు తెల్లవారుజామున కూలినది పాత భవనంలోని పైభాగం. దానిని 2009లో ప్రారంభించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన భవనం అవతలివైపు ఉంది" అని వెల్లడించారు. కూలిన భాగంలోని కొన్ని బీమ్‌లు తుప్పుపట్టి ఉన్నాయని ప్రశ్నించగా.. "దీని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు చర్య అవుతుంది. దీనిపై తనిఖీ చేయమని విమానాశ్రయ అధికారులను ఆదేశించాం. మంత్రిత్వ శాఖ, డీజీసీఏ విడివిడిగా దర్యాప్తు చేస్తుంది" అని వెల్లడించారు.

విమానాశ్రయంలో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఆ కూలిన టెర్మినల్‌ను ఇటీవలే ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ ఆరోపించారు. "గత పదేళ్ల కాలంలో మోదీ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవినీతి, నేరపూరిత నిర్లక్ష్యం ఈ దుస్థితికి కారణం" అని దుయ్యబట్టారు. ఈ విమర్శలను ఉద్దేశించే కేంద్రమంత్రి బదులిచ్చారు. అదంతా తప్పుడు సమాచారం అని కొట్టిపారేశారు. కూలిపోయిన ఈ టర్మినల్ పైభాగాన్ని 2008-09 సంవత్సరంలో నిర్మించారని తెలిపారు.

ఈ ఘటనపై కేంద్రమంత్రి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తరఫున మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. గాయపడినవారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు ఇస్తామని వెల్లడించారు. అలాగే సప్దర్‌జంగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని ఆయన పరామర్శించారు.

ఇక ఈ ఘటనతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వారు ప్రయాణించాల్సిన విమానాల గురించిన సమాచారం అందక గందరగోళానికి గురయ్యారు. ఈ క్రమంలో డీజీసీఏ విమానయాన సంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. ప్రత్యామ్నాయ విమానాలు ఏర్పాటుచేయాలని, విమానాలు రద్దయితే టికెట్ రీఫండ్ ఇవ్వాలని వెల్లడించింది.

## ప్రధాని నరేంద్ర మోడీ , అమిత్ షా , రాజ్ నాథ్ సింగ్‌లను కుటుంబ సమేతంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సి.యం రమేష్







**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఢిల్లీ లో గురువారం నాడు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ ప్రధాని నరేంద్ర మోడీ ని కుటుంబసమేతంగా కలసి ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు గాను శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువ తో సత్కరించారు.ఈ సందర్భంగా నరేంద్ర మోడీ భాజపా తరుపున ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక మెజారిటీ తో అనకాపల్లి ఎం.పీ గా అఖండ విజయం సాధించనందుకు సీఎం రమేష్ కు అభినందనలు తెలియజేసారు.గెలుపు కొరకు కుటుంబ సభ్యులు అందరు చేసిన కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపి వారితో కొంత సమయం ముచ్చటించారు.అనంతరం కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ని వారి ఛాంబర్ లో కలసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్చాము అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

అనంతరం రక్షణ శాఖ మాత్యులు రాజ్ నాథ్ సింగ్ ని కుటుంబసమేతంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణిస్తున్న పార్లమెంటు కొత్త భవనాన్ని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌ను సీఎం రమేష్ కుటుంబ సభ్యులు సందర్శించారు.18 వ లోక్ సభ మొదటి సెషన్ లో భాగంగా నేడు రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ప్రసంగం జరుగుతున్న నేపథ్యంలో కొత్త లోక్ సభలో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న సీఎం రమేష్ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన కింజరపు ఎర్రం నాయుడు తనయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో సీ.ఎం రమేష్ కుటుంబసభ్యులు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం సీ.ఎం రమేష్ తనయులు రిత్విక్ ,రిత్విన్ మంత్రివర్యులు తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.అదేవిధంగా లోక్ సభ స్పీకర్ గా రెండోసారి ఎన్నికైన ఓం బిర్లా ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు.

వివిధ రాష్ట్రాల నుండి ఎన్నికైన ప్రముఖ పార్లమెంట్ సభ్యులును, కేబినేట్ మంత్రులను కలసి మర్యాదపూర్వకంగా కలసి సీ.ఎం రమేష్ శ్రీదేవి రమేష్ కుమారులు రీత్విక్ కోడలు పూజ రీత్విక్ చిన్న కుమారుడు రీత్విన్ శుభాకాంక్షలు తెలియజేసారు

## రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధి చేసుకోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాజకీయలకు అతీతంగా పనిచేసి పట్టణ అభివృద్ధి కి తోర్పాటు ను అందిద్దామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. మునిసిపల్ సర్వసభ్య సమావేశం లో అయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎంతో నమ్మకముతో ఓట్లు వేసి మంచి మెజార్టీ ఇచ్చారు. వారి ఆశలు ఆకాంక్షలు తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారిగా మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు పార్టీ నాయకులు, ఘన స్వాగతం పలికారు. కమిషనర్ శ్రీనివాస్ యువత విభాగాల అధికారులు సిబ్బంది ఎమ్మెల్యేని సత్కరించారు .అనంతరం సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. చైర్పర్సన్ గౌరీశ్వరి ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందించిశుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ ,వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యేను పరిచయం చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో చైర్ పర్సన్ కుర్చీ పక్కనే ఎమ్మెల్యే కి కుర్చీ వేయడం ఆయన సమావేశాన్ని నడిపించడం వంటి కొత్తవరవడిలు చోటు చేసుకున్నాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే విజయ్ చంద్రకు చైర్ పర్సన్ కుర్చీ పక్కన తనకు కుర్చీ వేయడాన్ని ఎమ్మెల్యే సున్నితంగా తిరస్కరించారు. విశాఖ తదితర పట్టణ ప్రాంతాల్లోపలు సమావేశాలు చూశానని సభ నడిపించాల్సిన అధ్యక్షులు పక్కన ఎమ్మెల్యేలు మంత్రులుకూర్చోవడం నేనెక్కడ చూడలేదని ఎమ్మెల్యే వివరించారు సమావేశాల్లో గతంలో ఏం జరిగిందో తనకు అనవసరమని ఇకనుంచి అంతా నిబంధన మేరకు, అనుసరిస్తూ జరుగుతుందని కుర్చీని తొలగించాలని ఆయన వివరించారు. ఎమ్మెల్యే ఔన్నత్యానికి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు జేజేలు పలికారు. గతంలో ఎమ్మెల్యే జోగారావు కూర్చునే కూర్చుని పసుపు నీళ్లతో శుభ్రం చేసి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి కుర్చీని తొలగించారు. పోడియం దిగువన ఎమ్మెల్యే కుర్చీ ఏర్పాటు చేశారు అక్కడ నుంచి ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధి అందరి లక్ష్యం కావాలని ఎమ్మెల్యే అన్నారు తనకు ఎవరూ శత్రువులు కాదని రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే అని ఏ అభివృద్ధి పని అవసరమైన తనను సంప్రదించవచ్చని ప్రజల సమస్యలే ముఖ్యం తప్ప రాజకీయాలు కాదని వివరించారు. ఎజెండాలో పొందుపరిచిన 14 అంశాలను అధికారులు చదివి వినిపించారు కౌన్సిలర్లు ఏవైనా సందేహాలు లేవలెత్తితే ఎమ్మెల్యే ఎంతో సమయస్ఫూర్తితో సమాధానాలు ఇస్తూ సమస్య పరిష్కారానికి మార్గం చూపారు. వైకాపా పాలనల్లో ఎన్నడూ చూడని విధంగా కౌన్సిల్ సమావేశం జరగడం పట్ల అంతా హర్ష వ్యక్తం చేశారు తెలుగుదేశం , జనసేన, భాజపా ,శ్రేణులు జేజేలు పలికారురు.

## శ్రీ క్షేత్రం లో ధనలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తం గా వేదమంత్రాల నడుమ ధనలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ , భక్తులు పాల్గొన్నారు.

## పి.వి. నరసింహారావు 104వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు 104వ జయంతి వేడుకలు పి.వి. నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ మరియు వివేకానంద సంస్థాన్ ఘనంగా నిర్వహించారు. వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డా.సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్, వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, యువ జన నాయకుడు ద్రోణం రాజు ఉన్నారు. శ్రీ వత్సవ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు వస్త్రదానం, పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నరసింహారావు గొప్ప మేధావి, బహుభాషా పండితుడు అని కొనియాడారు. కమల్ బైడు, రాథోడ్, నారాయణరావు, డి.ఎస్.వర్మ, రాఘవేంద్ర మిశ్రా, కె.వి. శర్మ, పి.రవి శంకర్, నండూరి రామకృష్ణ పి వెంకట లక్ష్మి యస్ ఆర్ సి పి మహిళా నాయకుడు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర , జిల్లా న్యాయసేవాధి కార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జూన్ 29న శనివారం నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్ వివాదాలు, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో కోర్టు వారు ఇచ్చిన నివేదిక, జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో నమోదైన కేసుల ప్రకారం రాజీ పడటానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేశారన్నారు. ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, జాతీయ లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి వారి సమ్మతితో కేసుల పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

నోటీసులు అందిన కక్షిదారులు వారి కేసులను జాతీయ లోక్ అదాలత్ లో రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని తెలిపారు. ప్రస్తుతం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అనేక కేసులలో రాజీపడే అవకాశంవున్నదని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కేసుల కోసం ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, డబ్బు ఆదా అవుతుందని, సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయన్నారు. ఇప్పటికే జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి జాతీయ లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన లోక్ అదాలత్ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

## ఆచార్య విజయ్ మోహన్ సేవలు అభినందనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వకళా పరిషత్ దూర విద్యా విభాగం డైరెక్టర్ గా నియమితులు ఐన ఆచార్య విజయ్ మోహన్ ను సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు,ఎయూ సైకాలజీ విభాగం పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీను బాబు అభినందించారు.. ఈ మేరకు శుక్రవారం విజయ్ మోహన్ ను గంట్ల శ్రీను బాబు మర్యాద పూర్వకముగా కలుసుకుని ఘనంగా సత్కరించారు.

ఆంధ్ర యూనివర్సిటీ లో అనేక విభాగాల్లో విజయ్ మోహన్ అంకిత భావము తో సేవలు అందించారని శ్రీను బాబు కొనియాడారు.. ఈ కార్యక్రమం లో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహ రావు, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి.. దూర విద్యా విభాగం కి చెందిన డాక్టర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విసి రాజీనామాతో ఎయులో పండగ వాతావరణం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్టర్ తమ పదవులకి రాజీనామా చేయడం జరిగింది ఈ సందర్భంగా యూనివర్సిటీలో పండగ వాతావరణం నెలకొన్నది ముఖ్యంగా ఐదు సంవత్సరాలుగా నిరంకుశ పాలన అంతమైనందుకు యూనివర్సిటీలో ఒక్కసారిగా ఆనందాలు పండగ వాతావరణం నెలకొన్నది. బాణాసంచా టపాకాయలు కాల్చుకుని అందరూ కూడా ఆనందాన్నిగా ఉన్నారు. ప్రొఫెసర్ జాన్ ఈ సందర్భంగా ఆంధ్ర ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ చేస్తున్నటువంటి దీక్ష వద్ద తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే న్యాయ విచారణకు ఆదేశం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాం అని డాక్టర్ ఎం సురేష్ మీనన్ కోరారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో జరిగినటువంటి అన్యాయాలు అక్రమాలు జరిగినటువంటి నియమకాలను తక్షణమే నిలిపివేయాలని డాక్టర్ అర్జునుడు కోరారు. దీక్ష శిబిరానికి టిడిపి ప్రధాన కార్యదర్శి ఆరేటి మహేష్ మరియు అధికార ప్రతినిధి డాక్టర్ శ్యాంసుందర్ ఈ కార్యక్రమానికి మద్దతు పలుకుతూ వాళ్లపై న్యాయ విచారణకు డిమాండ్ చేశారు. ఈ విషయం హెచ్ ఆర్ డి మంత్రి నారా లోకేష్ డ్యూటీకి తీసుకు వెళ్తానని ఈ సందర్భంగా ఆ రేటు మహేష్ మరియు శ్యాంసుందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సురపడు, డాక్టర్ యు శాంతి డాక్టర్ ప్రకాష్ డాక్టర్ భాను డాక్టర్ శ్రీను శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

# సినిమా



## నార్త్ అమెరికాలో కల్కి ఊచకోత




యంగ్ రెబల్ స్టార్ మరోసారి కల్కి 2898ఏడీ సినిమాతో బాక్సాఫీస్ రారాజు అనిపించుకున్నారు. సినిమాకి చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రమోషన్స్ చేయకపోయిన ఊహించని స్థాయిలో హైప్ క్రియేట్ అయ్యింది. భారీగా అడ్వాన్స్ బుకింగ్స్ జరిగాయి. మొదటి మూడు రోజులకి చాలా చోట్ల థియేటర్స్ ఫుల్ అయిపోయాయి. రెండు ట్రైలర్స్ తోనే సినిమా ఎలా ఉండబోతోందనేది నాగ్ అశ్విన్ ఆడియన్స్ కి పరిచయం చేసేశారు. దీంతో కల్కి చూడాలనే ఇంటరెస్ట్ అందరికి పెరిగింది. కల్కి 2898ఏడీ అడ్వాన్స్ బుకింగ్స్ నార్త్ అమెరికాలో రెండు వారాల ముందుగానే స్టార్ట్ చేశారు. దీంతో మూవీ ప్రీమియర్ షోలు, ఫస్ట్ డే చూడాలని అనుకునేవారు ముందుగానే టికెట్స్ బుక్ చేసుకున్నారు. జూన్ 26న నార్త్ అమెరికాలో కల్కి మూవీ ప్రీమియర్ షోలు పడ్డాయి. వీటికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాకి పాజిటివ్ టాక్ రావడంతో రిలీజ్ తరువాత కూడా టికెట్ బుకింగ్స్ జోరుగా జరిగాయి. మల్టీప్లెక్స్ లలో ఊర మాస్ సౌండ్ కేవలం ప్రీమియర్స్ ద్వారానే కల్కి 2898ఏడీ మూవీ నార్త్ అమెరికాలో 3.9 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ అందుకుంది. ఇండియన్ బాక్సాఫీస్ హిస్టరీలోనే ఇదే హైయెస్ట్ ప్రీమియర్ కలెక్షన్స్. ఇక రిలీజ్ రోజైన కూడా 1.5ం మిలియన్ డాలర్స్ కి పైగా కలెక్షన్స్ వసూళ్లు అయ్యాయి. ఓవరాల్ 5.5ం మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ ని కల్కి మూవీ మొదటి రోజు అందుకుంది. ఇప్పటి వరకు ఏ సినిమా కూడా ఈ స్థాయిలో వసూళ్లు అందుకోలేదు. నార్త్ అమెరికాలో కల్కి2898ఏడీ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేసిన ప్రత్యంగిర కలెక్షన్స్ డీటెయిల్స్ ని రివీల్ చేసింది. సినిమా భైరవ క్యారెక్టర్ లో ప్రభాస్ చెప్పిన డైలాగ్ ని ఈ కలెక్షన్స్ కి జత చేసి ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు. రికార్డ్స్ చూసుకో ఇంత వరకు ఒక్క ఫైట్ కూడా ఓడిపోలేదు. ఇది కూడా ఓడిపోను అంటూ ప్రభాస్ చెప్పే డైలాగ్ ని కలెక్షన్స్ రిపోర్ట్ తో పాటు వైరల్ అవుతోంది. కల్కి మూవీ వరల్డ్ వైడ్ గా ఓవరాల్ కలెక్షన్స్ 200ం కోట్లకి పైనే ఉంటాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. అయితే ఆర్ఆర్ఆర్ మూవీ రికార్డ్ ని కల్కి బ్రేక్ చేసిందా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఒక వేళ బ్రేక్ చేస్తే మాత్రం కచ్చితంగా అది ట్రెండ్ సెట్టర్ అవుతుంది. మరల ప్రభాస్ దరిదాపుల్లోకి ఎవరు వచ్చే అవకాశం ఉండకపోవచ్చని సినీ విశ్లేషకులు అంటున్నారు.

## ఫిట్‌నెస్‌తోనే ఆనందం అందం



ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యం లేనిదే ఏదీ లేదు. ఎంత ధనికులు అయినా అనారోగ్యంతో ఉన్నప్పుడు వారు కోరుకునేది కేవలం తాను ఆరోగ్యంగా ఉంటే చాలు అని...! నేటి ఆధునిక ఒత్తిళ్ల జీవితంలో ప్రజలకు లేనిదే అది. దీనికి సామాన్యులు సెలబ్రిటీలు అనే తేడా లేదు. అందాల కథానాయిక సమంత రూత్ ప్రభు ఇంతకుముందు మయోసైటిస్ లాంటి ఆటో ఇమ్యూన్ వ్యాధితో పోరాడిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో పోరాడి విజేతగా నిలిచింది సామ్. అయితే తన విజయంలో శారీరక శ్రమ, ఫిటెనెస్ నియమాలు ప్రధాన భూమిక పోషించాయి. యోగా, జిమ్, డ్యాన్సింగ్ సెషన్స్ తో పూర్తిగా సమంత మానసిక, శారీరక ఆరోగ్యాలను సంపాదించుకుంది. అన్ని కలతల నుంచి బయటపడటానికి ఫిట్ నెస్ రొటీన్ ఉపకరించింది. ఇక సమంత ఫిట్‌నెస్ శిక్షణ గురించి ఎంత చెప్పినా తక్కువే. తను ఎప్పటికప్పుడు వైవిధ్యమైన శారీరక వ్యాయామాలను ఎంచుకుంటోంది. ఇప్పుడు పోల్ డ్యాన్స్ తో ఫిట్ నెస్ సూత్రాన్ని అనుసరించడం ఆసక్తిని కలిగిస్తోంది. తాను కోలుకునే ప్రయాణంలో భాగంగా వివిధ రకాల శారీరక శ్రమలను అన్వేషిస్తోంది. దీనికోసం రకరకాల వ్యాయామాలు, డ్యాన్సుల్లో శిక్షణ పొందుతోంది. తాజాగా సమంత షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ లో ముంబైలో ప్రముఖ పోల్ డ్యాన్స్ శిక్షకురాలు జోన్ మిచెల్‌తో డ్యాన్స్ సెషన్ తర్వాత సమంత సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేసారు. ఈ అనుభవం అద్భుతం అంటూ తన పోల్ డ్యాన్స్ అనుభవం గురించి వెల్లడించారు. శరీరాన్ని నిరంతరం ఉత్తేజితంగా ఉంచడం ద్వారా అన్నిరకాల రుగ్మతలకు చెక్ పెట్టవచ్చనే ప్రాథమిక సూత్రాన్ని తూ.చ తప్పక అనుసరస్తోంది సామ్. తను ఇప్పుడు పూర్తిగా ఫిట్ గా ఉంది. నటిగా కెరీర్ పరంగా స్పీడ్ పెంచేందుకు అన్నివిధాలా సిద్ధంగా ఉంది. ప్రస్తుత కెరీర్ విషయానికి వస్తే... సమంత తదుపరి బంగారం చిత్రంలో కనిపించనుంది. ఈ సినిమాతో నిర్మాతగాను సామ్ ఆరంగేట్రం చేస్తుంది. వరుణ్ ధావన్‌తో కలిసి సిటాడెల్: హనీ బన్నీలో నటించింది. రాజ్ అండ్ DK దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఈ సంవత్సరం OTTలో ప్రీమియర్ అవుతుంది.

## మెగాస్టార్.. కాస్త జాగ్రత్తగా..



మెగాస్టార్ చిరంజీవి సెకండ్ ఇన్నింగ్ లో ఇప్పటి వరకు ఐదు డిఫరెంట్ సినిమాలు చేశారు. అందులో ఒక్క వాల్తేరు వీరయ్య మాత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. మిగిలిన సినిమాలు చెప్పుకోదగ్గ స్థాయిలో మెప్పించలేదు. మెగాస్టార్ నుంచి చివరిగా వచ్చిన భోళా శంకర్ అయితే చిరంజీవి కెరీర్ లో టాప్ డిజాస్టర్స్ లో ఒకటిగా నిలిచింది. ఆ సినిమా మరీ ఆ స్థాయిలో ఫ్లాప్ అవుతుందని ఎవరు ఊహించలేదు. అయితే ఇకపై కథల ఎంపికలో మెగాస్టార్ చిరంజీవి మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని అనుకుంటున్నారు. ప్రేక్షకుల అభిరుచి మారిన నేపథ్యంలో పంక్తు కమర్షియల్ కాకుండా బలమైన కథ, కథనాలతో పాటు సూపర్ ఫిక్షనల్ కాన్సెప్ట్ లతో మూవీస్ చేయాలని అనుకుంటున్నారు. అందులో భాగంగానే వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర మూవీ చేస్తున్నారు. ఈ సినిమా సూపర్ ఫిక్షనల్ జోనర్ లోనే సోషియో ఫాంటసీ కథాంశంతో ఉండబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది 40 శాతం షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. సీనియర్ హీరోయిన్ త్రిష ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా నటిస్తోంది. అలాగే మరో నలుగురు హీరోయిన్స్ కీలక పాత్రలలో కనిపించబోతున్నారు. ఈ చిత్రం తర్వాత మెగాస్టార్ చేయబోయే సినిమాల గురించి అప్పుడే చర్చ మొదలైంది. చిరంజీవి కూడా సెలక్టివ్ గా కథలు ఎంచుకోవాలని భావిస్తున్నారు. అలాగే యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ తో కొత్త ఐడియాస్ తో మూవీస్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యం చిరంజీవి ఇప్పటికే దర్శకులని పిలిపించుకొని కథలు వింటున్నారంట. వారిలో ఒక యంగ్ డైరెక్టర్ ఉన్నట్లు తెలుస్తోంది. కంప్లీట్ ఎంటర్టైన్మెంట్ బేస్డ్ గా ఓ కథని ఆ దర్శకుడు చిరంజీవికి చెప్పారంట. ఆ కథ మెగాస్టార్ కి నచ్చిందని టాక్. అలాగే మరోవైపు చందూ మొండేటి దర్శకత్వంలో మూవీ చేయాలనే ఆలోచనలో ఉన్నారంట. ఆయన కూడా చిరంజీవిని దృష్టిలో ఉంచుకొని ఓ కథని సిద్ధం చేసారంట. వీరితో పాటు కమర్షియల్ డైరెక్టర్ హరీష్ శంకర్ పేరు కూడా చిరంజీవి నెక్స్ట్ దర్శకుల జాబితాలో వినిపిస్తోంది. కమర్షియల్ కథలైనా తనదైన స్క్రీన్ ప్లే మ్యాజిక్ తో ఎంటర్టైన్మెంట్ జోడి చెప్పడం హరీష్ స్టైల్. చేసినవి తక్కువే అయిన సక్సెస్ లు ఎక్కువ అందుకున్నాడు. ప్రస్తుతం హరీష్ శంకర్ రవితేజతో మిస్టర్ బచ్చన్ మూవీ చేస్తున్నారు. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ తో చేస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ కంప్లీట్ చేయాల్సి ఉంది. మరి మెగాస్టార్ తో ఎప్పుడు స్టార్ట్ చేస్తారో చూడాలి.

## పాఠ్యాంశంలో తమన్నా.. తల్లిదండ్రులు అభ్యంతరం!



మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా పేరు ఊహించని ఓ వివాదంలో తెరపైకి వచ్చింది. అది స్కూల్ పిల్లల తల్లిదండ్రుల్లో వ్యతిరేకతకు కారణమైంది. ప్రముఖ దక్షిణాది నటి తమన్నా భాటియాపై పాఠ్యపుస్తకాలలోని అధ్యాయంపై హెబ్బాల్ (బెంగళూరు)లోని సింధీ హైస్కూల్‌లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వారు సమస్యను పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించకపోవడంతో కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ .. అలాగే కర్ణాటకలోని ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలల అనుబంధ నిర్వహణ సంస్థల్ని ఆశ్రయించాల్సి వచ్చింది. తమన్నాపై పాఠ్యాంశం ఉన్న ఇదే అధ్యాయంలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ వంటి సింధీ కమ్యూనిటీకి చెందిన ప్రముఖులు.. కెరీర్ విజయవంతంగా సాగిస్తున్న ఇతర సెలబ్రిటీలపై ప్రస్థావన ఉంది. అయితే తమన్నాకు సంబంధించిన కంటెంట్‌తో మాత్రమే తమకు సమస్య ఉందని తల్లిదండ్రులు చెప్పారు. పాఠశాలలో సింధీస్‌పై 7వ తరగతి పాఠ్యపుస్తకం ఉంది. అందులో ఒక అధ్యాయం-విభజన తర్వాత జీవితం: సింధ్-లో 1947 నుండి 1962 వరకు వలసలు, సంఘం, ఇతర కలహాలు వంటివి ఉన్నాయి. సింధీలు భాషాపరమైన మైనారిటీ అయినందున విద్యార్థులకు వారి సంఘం తాలూకా సంస్కృతిని పరిచయం చేసే ప్రయత్నమిది. మరో సంస్కృతి గురించి పిల్లలకు పరిచయం చేయడంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు! అని కమీషన్ అలాగే అసోసియేషన్ ముందు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు చెప్పారు. కానీ గ్రేడ్ 7 విద్యార్థులకు సరిపోని నటిపై ఒక అధ్యాయాన్ని కలిగి ఉండటమే మా అభ్యంతరం.. అని ఫిర్యాదు చేసారు. ఇలా ఈ పాఠ్యాంశంపై అభ్యంతరాలు చెబితే తమ వార్డులకు బదిలీ సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యం బెదిరిస్తోందని కొందరు తల్లిదండ్రులు ఆరోపించారు. అనుచితమైన కంటెంట్... సింధీ కమ్యూనిటీలోని ప్రముఖ నటీనటులపై పాఠాలు ఉన్నా కానీ మాకు ఎటువంటి సమస్యలు లేవు.. కానీ పిల్లలు ఈ నటి గురించి ఇంటర్నెట్‌లో వెతికితే వారు అనుచితమైన కంటెంట్‌ను చూస్తారు! అని మరొక పేరెంట్ వాదించారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డి శశికుమార్ ఇలా అన్నారు. ఏదేమైనా ఏదైనా కంటెంట్‌ను జోడించడానికి లేదా తొలగించడానికి సంబంధిత బోర్డు ఆమోదం పొందాలి. దానికి పాఠశాల అనుబంధంగా ఉంది. తల్లిదండ్రులు తప్పనిసరిగా (కాబట్టి) బోర్డు ముందు దానిని తీసుకురావాలి. అయితే దీనిపై వ్యాఖ్యానించడానికి పాఠశాల అధికారులు అందుబాటులో లేరని ప్రముఖ జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది.

## ఈ హీరోయిన్ లక్కు మామూలుగా లేదు!



కొంతమంది అందాల భామలు అందం, ఆకర్షణ, నటన పరంగా బెస్ట్ అనిపించుకున్నా ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేరు. అయితే కొంత మంది మాత్రం ఒక్క మూవీ కూడా రిలీజ్ కాకుండానే వరుస అవకాశాలు తెచ్చుకుంటారు. ఇప్పుడు టాలీవుడ్‌లో రెండో జాబితాలోకి ఓ నార్త్ ఇండియన్ బ్యూటీ వచ్చి చేరింది. ఈ బ్యూటీనే భాగ్యశ్రీ బోర్సే. ఈ బ్యూటీ మోడలింగ్‌లో అడుగుపెట్టిన తర్వాత అనూహ్యంగా హిందీలో యారియాన్ 2లో హీరోయిన్‌గా ఛాన్స్ అందుకుంది. తరువాత తెలుగులో రవితేజకి జోడీగా మిస్టర్ బచ్చన్ సినిమాలో ఛాన్స్ సొంతం చేసుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇంకా ఈ సినిమా రిలీజ్ కాకుండానే తెలుగులో మరో మూడు సినిమాలలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. అవన్నీ కూడా పాన్ ఇండియా లెవల్ లో తెరకెక్కుతోన్న సినిమాలే కావడం విశేషం. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా ఖరారయ్యింది. ఈ బ్యూటీ షూటింగ్‌లో కూడా ఇప్పటికే పాల్గొన్నట్లు తెలుస్తోంది. అలాగే సుజిత్ దర్శకత్వంలో నేచురల్ స్టార్ నాని ఒక మూవీ చేయనున్నాడు. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లొచ్చు. ఈ చిత్రంలో కథానాయికగా భాగ్యశ్రీ బోర్సేని కన్ఫర్మ్ చేసుకున్నారంట. అలాగే ప్రస్తుతం వెంకి అట్లూరి దర్శకత్వంలో లక్కీ భాస్కర్ మూవీ చేస్తోన్న దుల్కర్ సల్మాన్ నెక్స్ట్ సినిమా కూడా తెలుగులోనే చేయబోతున్నాడంట. రవి అనే కొత్త దర్శకుడితో ఈ మూవీ ఉండబోతోందని సమాచారం. ఈ చిత్రంలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సేని కన్ఫర్మ్ చేసారంట. త్వరలో ఈ సినిమాకి సంబందించిన ఎనౌన్స్ మెంట్ వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోన్న మాట. తెలుగులో ఇంకా మొదటి సినిమా రిలీజ్ కాకుండానే మరో మూడు పాన్ ఇండియా సినిమాలలో అవకాశాలని భాగ్యశ్రీ బోర్సే అందుకుంది. అందుకే టాలీవుడ్ నెక్స్ట్ స్టార్ హీరోయిన్ భాగ్యశ్రీనే అని సినీ విశ్లేషకులు అంటున్నారు. పూణేకి చెందిన ఈ బ్యూటీ లుక్ పరంగా తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉండటంతోనే వరుస అవకాశాలు వస్తున్నాయనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ లో రష్మిక టాప్ హీరోయిన్ గా దూసుకుపోతోంది. నెక్స్ట్ స్టార్స్ జాబితాలో శ్రీలీల కనిపిస్తోంది. అయితే ఈమెకి ఆశించిన స్థాయిలో సక్సెస్‌లు పడటం లేదు. ఇక భాగ్యశ్రీ లక్ ఫ్యాక్టర్ ఎలా ఉంటుందో మిస్టర్ బచ్చన్ తో తెలిసిపోయే ఛాన్స్ ఉంది.

# 29 నుంచి కళాభారతిలో వారం రోజుల పాటు ఉచితంగా సురభి నాటకాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశ నాటక రంగ చరిత్రలో సురభికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది గత 140 సంవత్సరాలుగా భారతదేశం అంతటా అలాగే బర్మా, ప్యారిస్ లాంటి ఇతర దేశాల్లో కూడా ఈ నాటకాలను ప్రదర్శించడం జరిగింది. అటువంటి సురభి నాటకాలను విశాఖ జిల్లా వాసులకు పరిచయం చేసింది బాదం గీర్ సాయి, రంగసాయి నాటక సంఘం. ఇప్పటివరకు సుమారు వందకు పైగా సురభి నాటకాలను విశాఖలో ప్రదర్శించడం జరిగింది. ఇప్పుడు రంగసాయి నాటక సంఘం ఈనెల 29వ తేదీ నుంచి విశాఖపట్నం. మద్దిలపాలెం కళాభారతి ఏ.సి. ఆడిటో రియం వేదికగా సుమారు వారం రోజులు పాటు ఈ సురభి నాటకోత్స వాలు నిర్వ హిస్తున్నారు. ఈనెల 29వ తేదీ నుంచి జూలై 5 వరకు ప్రతిరోజు సాయంత్రం 6.15 ని.లకు సభా కార్యక్రమం, 6.45 ని.లకు ఈ సురభి నాటకాలు ప్రదర్శించడం జరుగుతుంది.

జూన్ 29వ తేదీన మాయాబజార్, 30వ తేదీన భక్త ప్రహ్లాద, జులై 1వ తేదీన లవకుశ, 2వ తేదీన భూకైలాస్, 3వ తేదీన పాతాళ భైరవి, 4వ తేదీన శ్రీకృష్ణ లీలలు, 5వ తేదీన మరొకసారి మాయాబజార్ నాటకాన్ని పూర్తిగా కళాభారతి వారి సౌజన్యంతో ఆరోజు ప్రదర్శన జరుగుతుంది. ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులుగా బాదంగిర్ సాయి మరియు సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యవహరి స్తారు. ఎస్.ఆర్.కె. ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎమ్. ఎస్. ఏన్. రాజు, కంచర్ల అచ్యుత్ రావు, కళా హాస్పిటల్ డాక్టర్ పి.వి. రమణమూర్తి, వి.వి. నామనరావు, వి.వి.రమణ మూర్తి, డాక్టర్ సూరపనేని విజయ కుమార్, మావూరి వెంకటరమణ, పైడా కృష్ణ ప్రసాద్ వంటి కొంతమంది నగర పెద్దల సహకారంతో ఈ సురభి నాటకోత్సవాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ నాటకాల్ని తిలకించడానికి ఏ విధమైన ప్రవేశము లేదు. అందరూ ఆహ్వానితులే, నాటకాన్ని తిలకించిన తర్వాత ప్రేక్షకుల తమ సహాయ సహకారాలు ఆ సురభి కళాకారులకు, సురభి సహాయ నిధికి అందజేయ గలరు. కావున ఈ సదవకాశాన్ని విశాఖ నగర ప్రజలు అందరూ కూడా కుటుంబ సమేతంగా తిలకించడానికి విచ్చేయవలసినదిగా మీడియా సమావేశంలో నిర్వాహకులు తెలియ జేశారు. అత్యాధునిక యానిమేషన్స్ కు ధీటుగా మానవ మేధస్సు కు ఆశ్చర్యం అద్భుతాలు సురభి నాటకాలు, పద్య నాటకం మన సంస్కృతి, సురభి నాటకం మన సంపద, ప్రోత్సహించడం మన అందరి భాద్యత అని విశాఖ ప్రజలకు రంగసాయి నాటక సంఘం అధ్యక్షులు బాదంగిర్ సాయి ప్రత్యేకంగా పిలుపు ఇచ్చారు.

# తోటపల్లి నీరు విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు నీటిని ఖరీఫ్ పంటకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి శుక్రవారం విడుదల చేశారు. తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ వద్ద జరిగిన కార్యక్రమంలో పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి సమక్షంలో మంత్రి నీటిని విడుదల చేశారు. వర్షం కురుస్తున్నా లెక్కచేయక రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నిరూపిస్తూ నీటిని విడుదల చేశారు. కుడి ప్రధాన కాలువ ద్వారా ప్రాజెక్టు క్రింద మొత్తం 1,31,221 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. కుడి ప్రధాన కాలువ క్రింద పార్వతీపురం మన్యం జిల్లాలో సీతానగరం, బలిజిపేట మండలాలలో 27 గ్రామాలకు చెందిన 13,684 ఎకరాలకు సాగునీరు అందుతుండగా విజయనగరం జిల్లాలో బొబ్బిలి, చీపురుపల్లి, నెల్లిమర్ల, రాజాం నియోజక వర్గాలలోని 13 మండలాలలో 66 గ్రామాలకు చెందిన 25,060 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నియోజక వర్గంలో జి సిగడాం, లావేరు, రణస్థలం మండలాలలో 105 గ్రామాలకు చెందిన 38,975 ఎకరాలకు సాగునీరు అందుతుంది. వెరసి 333 గ్రామాలకు చెందిన 1,31,221 ఎకరాలకు ప్రధాన కుడి కాలువ ద్వారా సాగునీరు అందుతుంది. ఇందులో 84,033 ఎకరాలు స్థిరీకరణ, 47,188 ఎకరాలు కొత్త ఆయకట్టు గా ఉంది. ఈ సందర్భంగా మంత్రి సంధ్యా రాణి మాట్లాడుతూ పూడికలు, తుప్పలు తొలగించి శివారు భూములకు సైతం నీరు అందించాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని, తోటపల్లి ప్రాజెక్ట్ ను ప్రారంభించి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలను సస్యశ్యామలం చేసారని తెలిపారు. తోటపల్లి, జంఝావతి ప్రాజెక్టులు, పూర్ణపాడు - లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేయుటకు ప్రయత్నిస్తున్నామని ఆమె చెప్పారు. ఇది రైతు ప్రభుత్వం అన్నారు. కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రైతులు పంటలు వేయుటకు భూములను సిద్ధం చేయాలని అన్నారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ శివారు భూములకు నీరు చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఉత్తర కోస్తా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకర రావు, పర్యవేక్షక ఇంజనీరు రాజరాజేశ్వరి, కార్యనిర్వాహక ఇంజనీర్లు జి.రామచంద్రరావు, ఆర్ అప్పల నాయుడు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీహరి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత పై పర్యవేక్షించిన డాక్టర్ చంద్రశేఖర్ దేవ్




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** కీటక జనిత నివారణ కార్యక్రమాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. చంద్రశేఖర్ దేవ్ శుక్రవారం పరవాడ గ్రామంలో పర్యవేక్షించి పరిసరాల పరిశుభ్రత గురించి దోమలు పెరిగే ప్రదేశాలలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో దోమ లార్వా పెరగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు ఏ విధంగా తెలియజేయలో జ్వర పీడితులకు రక్త పూతలు ఎలా సేకరించాలి. డెంగ్యూ మలేరియా బోదకాలు వ్యాధి" గ్రస్తులకు తక్షణ వైద్య సదుపాయం ఏ విధంగా అందించాలి అనే దానిపై వైద్య ఆరోగ్య సిబ్బంది కి తగిన సూచనలు తెలియజేశారు. నీరు నిలవ ఉన్న పల్లపు ప్రాంతాలను పర్యవేక్షించి వాటి నిర్మూలన చర్యలు పై సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాధి నిరోధక కార్యక్రమాలు ఎలా అమలు అవుతున్నాయో ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.

హారిక, ఎస్.ఓ.ఎ. రామచంద్ర రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎస్. సాయిరాం, పి. హెచ్. ఎన్. జానకి రామన్, ఫార్మసిస్టు విజయ కుమారి పంచాయతీ కార్యదర్శి జి. అచ్యుతారావు, ఏ.ఎన్.ఎం. రత్నకుమారి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్:** బహుముఖ ప్రజ్ఞశాలి, అపార మేధావి, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా ప్రముఖులు నివాళు లర్పించారు. పీవీ నరసింహ రావు తెలుగు రాష్ట్రాలకు, దేశానికి చేసిన సేవలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్మరిం చారు. పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. విప్లవాత్మక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు పునాదులు వేశారని గుర్తుచేశారు. మాజీ ప్రధాని పీవీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు అంజలి ఘటించారు. రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

దేశంలో ఆర్థిక సంస్కరణలు అమ లు చేసిన గొప్ప మేధావి పీవీ నరసింహ రావు. భూ స్వామ్య కుటుంబంలో పీవీ జన్మించారు. తనకు గల 1200 ఎకరాల్లో 1000 ఎకరాలను పేదలకు పంచారు. పీవీ నరసింహ రావు అమలు చేసిన భూ సంస్కరణలతో రైతు కూలీలకు భూమి దక్కిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా, కేంద్ర విద్యాశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఏపీ సీఎం పదవి చేపట్టి భూ సంస్కరణలను అమలు చేశారు.

ఏ పదవి చేపట్టిన వన్నె తీసుకొచ్చారు. పీవీ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో గురుకుల విద్యను ప్రవేశపెట్టారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నవోదయ పాఠశాలలను ప్రారంభించారు. జైళ్ల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఓపెన్ జైల్ అనే పద్ధతికి శ్రీకారం చుట్టారు. సీఎంగా భూ సంస్కరణలు, ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేశారు.

# జవహర్‌రెడ్డికి మళ్లీ పోస్టింగ్



అమరావతి: వైకాపా ప్రభుత్వంలో కీలక హోదాల్లో వివాదాస్పదంగా పనిచేసి, ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్న ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు రిటైర్మెంట్ ముంగిట పోస్టింగులు ఇచ్చి కూటమి ప్రభుత్వం హుందాగా వ్యవహరించింది. వారిలో ఒకరు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి కాగా, మరొకరు పూనం మాలకొండయ్య.

గత ప్రభుత్వంలో సీఎస్‌గా పనిచేసిన జవహర్‌రెడ్డి.. నాటి అధికార పార్టీ పెద్దలతో అంటకాగడంతో పాటు ఎన్నికల్లో వైకాపాకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు మూటగట్టుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలకు ప్రయోజనం చేకూర్చడం కోసం తీవ్రంగా శ్రమించారు. పింఛన్ల కోసం వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బంది పడేలా చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పోస్టింగ్ విషయంలో కూడా రిటైర్మెంట్ ముందు అమానవీయంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించగా ఆయన కోర్టుకు వెళ్లి పోస్టింగ్‌కు అనుమతి పొందాల్సి వచ్చింది. ఇలాంటి వివాదాస్పద చర్యల కారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం జవహర్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టినా.. ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పోస్టింగ్ ఇచ్చి హుందాగా వ్యవహరించింది. పోస్టింగ్ లేకపోతే అవమానకరంగా పదవీవిరమణ చేయాల్సి వచ్చేది. దీంతో ఆయనను ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనకబడిన వర్గాలు) సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఈ పోస్టులో ఉన్న అనంత రామును అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిరీక్షణలో ఉన్న పూనం మాల కొండయ్యను సాధారణ పరిపాలన శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న పోలా భాస్కర్‌ను అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించారు. పూనం మాలకొండయ్య వైకాపా హయాంలో నాటి సీఎం జగన్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆమె కూడా ఈ నెలాఖరులో రిటైర్ కానున్నారు.

ఇటీవల కేంద్ర సర్వీసునుంచి ఏపీ కేడర్‌కు వచ్చిన పీయూష్ కుమార్‌ను సీఎంకు ముఖ్య కార్యదర్శిగా నియ మించారు. ఆర్థికశాఖ (పీఎఫ్ఎస్) ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ రావత్ సెలవులో ఉన్నారు. ఆయన్ను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

# భూసేకరణ చెల్లింపులు వేగంగా జరగాలి



**విజయనగరం:** జిల్లాలో పలు ప్రాజెక్టులకు జరుగుతున్న భూ సేకరణ పనులు వేగంగా జరగాలని, అదే విధంగా చెల్లింపులు కూడా సత్వరమే జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం అయన ఛాంబర్ లో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు, జాతీయ రహదారులు, రైల్వే పనులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పై ఆయా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలిం చారు. ఆర్ అండ్ ఆర్ అంశాల పై ఆరా తీసారు. ఆర్.డి.ఓ సూర్య కళ మాట్లాడుతూ రన్ వే , అప్రోచ్ రోడ్ పనులు పురోభివృద్ధి లో ఉన్నాయని, ఆర్ అండ్ ఆర్ సమస్యలేమీ లేవని వివరించారు.

జాతీయ రహదారులకు సంబం ధించి ప్యాకేజి 1 లో మ్యుటేషన్ సమ స్యలు ఉన్నాయని, 3 లో రోడ్ పై విగ్రహాలు తొలగించవలసి ఉందని, చెల్లింపులు కొంత మేరకు పెండింగ్ ఉన్నాయని డిప్యూటీ కలెక్టర్లు తెలిపారు. రైల్వేస్ కు సంబంధించి భూ సేకరణ జరగవలసి ఉందని, పెదమానాపురం వద్ద గ్రామ కంఠం ఉందని, నోట "ఫికేషన్ జారీ చేయ వలసి ఉందని ఆర్.డి.ఓ సూర్య కళ తెలుపగా వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా పురిట "పెంట వద్ద చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, కోమటిపల్లి వద్ద భూ సేకరణ చేయవలసి ఉందని రైల్వే అధికారులు కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. రైల్వే వారికీ అవసరమగు భూ సేకరణ తక్షణమే చేయాలని, అలాగే చెల్లింపు లకు అవసరమగు నిధులను కూడా మంజూరుకు లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు భూసేకరణ కోసంనిధులు లేవని , పనులు ఎక్కడి కక్కడే నిలిచిపోయాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. పెండిడ్స్ వివరాల తో నోట్ సమర్పించాలని, ఇరిగేషన్ సెక్రటరీ కు లేఖ రాస్తామని తెలిపారు. తారకరక తీర్థ సాగర్, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులకు నిధులు లేక ఆగిపోయా యని , కొన్ని చోట్ల భూ సమస్యలు కూడా ఉన్నాయని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకురాగా , జే.సి, ఆర్.డి.ఓ రైతులతో మాట్లాడి భూ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సూచించారు.

ఈ సమావేశం లో జే.సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, ఆర్.డి.ఓ సూర్య కళ, డిప్యూటీ కలెక్టర్లు ప్రమీల, మురళీ, జోసెఫ్ , జి ఎం ఆర్ సంస్థ నుండి రామ రాజు, రైల్వే అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు, ఆయా మండల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## శారదా పీఠం ఆక్రమణలు
## కూల్చకపోతే ప్రాణత్యాగానికైనా సిద్ధం



తిరుమల: తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. తిరుమలలోని విశాఖ శారదా పీఠం ఆక్రమణలను ఏపీ సాధు పరిషత్తు స్వామీజీలు పరిశీలించారు. అనంతరం శ్రీనివాసానంద సరస్వతి మీడియాతో మాట్లాడారు.

"తిరుమలలో విశాఖ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారు. ఇక్కడ ఒక్కరికీ అన్నం పెట్టడం లేదు.. పూజలు చేయడం లేదు. 4 అంతస్తులకు అనుమతి ఇస్తే.. 6 అంతస్తుల నిర్మాణం చేపట్టారు. గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారు. 10వేల చదరపు గజాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు. శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం" అని శ్రీనివాసానంద సరస్వతి హెచ్చరించారు.

# నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం ఉదయం 10:00 నుంచి 12:00 గంట్ల వరకు జిల్లా పరిషత్ ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం. పోలినాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 29వ తేదీ ఉదయం 10.00గం.ల నుంచి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు ఒకటి నుంచి ఏడో స్థాయీ సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.00 గం.లకు రెండు, ఐదో స్థాయీ సంఘాల సమావేశాలు, ఉదయం 11.00 గం.లకు నాలుగు, మూడో స్థాయీ సంఘ సమావేశాలు, అదే విధంగా మధ్యాహ్నం 12.00 గం.లకు ఒకటి , ఆరు, ఏడో స్థాయీ సంఘ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో సభ్యులందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258,
Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.